




Cell : 98498 39560

RNI.No : APTEL/2021/80994

Dare to Write... Dare to fight


# వజ్రభారతి

vajrabharathi@gmail.com

ఎడిటర్ : పమ్మి ఏడుకొండలు


సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక








సంపుటి : 4 సంచిక : 126 ఎడిటర్ : పి.ఏడుకొండలు వెల : 2 రూపాయిలు తేదీ: గురువారం 8 -5-2025 పేజీలు : 12 E-mail:vajrabharathi@gmail.com

# ఉగ్ర తండాలపై 'రక్త సిందూరం'

అమాయక మహిళల నుదుటి నుంచి ముష్కరులు తుడిచేసిన సిందూరం వారి పాలిట రక్తసిందూరమే అయింది. దెబ్బతిన్న పులి పంజా విసిరితే ఎలా ఉంటుందో పాక్‌కు, దాని ప్రేరేపిత ఉగ్ర ముతాలకు తెలిసొచ్చింది. పహల్గాం ఉగ్ర దాడికి భారత్ అంతకంతా బదులు తీర్చుకుంది. పాక్, పీఓకేల్లోని 9 ప్రాంతాలపై సైన్యం విరుచుకుపడింది. లష్కరే, జైషే వంటి ఉగ్ర సంస్థల ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను సమూలంగా తుడిచిపెట్టింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టి 'ఆపరేషన్ సిందూర్'ను దిగ్విజయంగా పూర్తి చేసింది. 'జైహింద్' అంటూ పహల్గాం మృతులకు ఘనంగా నివాళులు అర్పించింది.

పహల్గాం ఉగ్ర దాడికి పక్షం రోజుల్లోనే భారత్ బదులు తీర్చుకుంది. అమాయక పర్యాటకులను పాశవికంగా పొట్టన పెట్టుకున్న ఉగ్ర ముష్కరులకు జన్మలో మర్చిపోలేని గుణపాఠం నేర్పింది. వారిని ప్రపంచం అంచుల దాకా వేటాడైనా కలలో కూడా ఊహించనంత కఠినంగా శిక్షిస్తామన్న ప్రధాని ప్రతిజ్ఞను సైన్యం దిగ్విజయంగా నెరవేర్చింది. ప్రతీకార దాడుల విషయంలో పూర్తి స్వేచ్ఛనిస్తూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంది.




## పాక్ ఉగ్ర తండాలపై విరుచుకుపడ్డ భారత్

## 100మందికి పైగా ఉగ్రవాదులు హతం

- 'పహల్గాం'కు బదులు తీర్చుకున్న భారత్
- 'ఆపరేషన్ సిందూర్'తో గర్జించిన సైన్యం
- ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ సంయుక్త ఆపరేషన్
- విరుచుకుపడ్డ క్షిపణులు, బాంబులు, డ్రోన్లు
- జైషే, లష్కరే ప్రధాన స్థావరాలు ధ్వంసం
- పదుల కొద్దీ ఉగ్ర శిక్షణ కేంద్రాలు కూడా
- మనందరికీ ఎంతో గర్వకారణం: మోదీ

2లో




## పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా 'ఆపరేషన్ సిందూర్' ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు.

2లో



## అజార్ కుటుంబసభ్యులు హతం

### 10 మంది మరణించారని స్వయంగా ప్రకటించిన జైషే చీఫ్

### బహావల్పూర్‌లో భారత దాడిలో మరో నలుగురు హతం

లాహోర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో

పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటాక మెరుపు దాడులు చేసింది. అంతర్జాతీయ ఉగ్రవాదులు మౌలానా మసూద్ అజర్ సారథ్యంలోని జైషే మహ్మద్, హాఫీజ్ సయీద్ నేతృత్వంలోని లష్కరే తొయిబాతో పాటు హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్ర తండాల వెన్ను విరిచింది. వాటి ప్రధాన స్థావరాలతో పాటు శిక్షణ శిబిరాలను కూడా నేలమట్టం చేసేసింది.



## అత్యవసర సేవల ఉద్యోగుల

# 'సెలవులు రద్దు'

- ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీఎం రేవంత్ సమీక్ష
- మంత్రులు, అధికారులంతా హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేయొద్దు
- మనమంతా సైన్యంతోనే అన్న సందేశం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి
- కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలకు సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యవసర సేవలు అందించే అన్ని విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకుని హైదరాబాద్‌లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించింది. పాకిస్తాన్‌లో ఉగ్రవాద

మిగతా 2లో

## ఈసారి అధికారం మనదే

- చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదు
- సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారు: వైఎస్ జగన్
- చంద్రబాబు ప్రభుత్వం హామీల అమల్లో ఘోరంగా విఫలమైంది
- కూటమి మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం లేదు
- పార్టీ కార్యకర్తలపై చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలను చూస్తుంటే చాలా బాధేస్తోంది

2లో

## గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

- కృష్ణా, గోదావరి బోర్డులకు ప్రాజెక్టుల అప్పగింత వ్యవహారంపై సుప్రీంకోర్టు
- ప్రాజెక్టులు అప్పగించాలని 2021లో కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ
- గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేసిన తెలంగాణ
- ఈ పరిస్థితిలో స్టే ఇవ్వడం సాధ్యం కాదని సుప్రీం స్పష్టీకరణ
- తదుపరి విచారణ జూలై 28కి వాయిదా



# ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

- నేను నిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటా..
- టెక్నాలజీ గురించి తెలుసుకుంటా
- స్వర్ణాంధ్ర, జీఎస్‌డీపీపై చంద్రబాబు సమీక్ష
- ముఖ్యమంత్రి చైర్మన్‌గా పీ4 ఫౌండేషన్
- జనాభా నిర్వహణపై త్వరలో ప్రత్యేక విధానం

అమరావతి, ప్రభుత్వ సేవల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉద్యోగులందరూ నైపుణ్యాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. వ్యవసాయ శాఖ అధికారి నుంచి సెక్రటరీ వరకు, కానిస్టేబుల్

మిగతా 2లో

# 'సెలవులు రద్దు'

శిబిరాలపై మంగళవారం అర్ధరాత్రి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ)లో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల నేపథ్యంలో మనమంతా సైన్యంతో ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదని అన్నారు. మీడియా, సోషల్ మీడియాలో ప్రభుత్వ ఉద్యోగులు అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు.

**ప్రజల కోసం 24/7 టోల్ ఫ్రీ నంబర్**

'సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ వెంటనే ఏర్పాటు చేయాలి. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మూడు కమిషనరేట్లకు సంబంధించిన సీసీటీవీలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి వచ్చి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి.

**రక్తం, ఆహారం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి**

బ్లడ్ బ్యాంకుల్లో రక్తం నిల్వలు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇందుకోసం రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలి. అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు ఆస్పత్రుల్లో పడకల అందుబాటుపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలి. ఆహార నిల్వలు కూడా తగినంత ఉండేలా చూడాలి. సైబర్ దాడులు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. ఫేక్ న్యూస్ ప్రచా రం చేసే వారిపై ఉక్కు పాదం మోపాలి. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో ఆందోళన మరింత పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి వాటిని అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రత పెంచాలి. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల దగ్గర కూడా భద్రత పెంచాలి. నగరంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి.

# గెజిట్‌పై స్టే ఇవ్వలేం!

హైదరాబాద్: తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కృష్ణా, గోదావరి పరీవాహకంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణను కృష్ణా నదీయాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు(జీఆర్ఎంబీ)కు అప్పగించాలని ఆదేశిస్తూ 2021 జూలై 15న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై ప్రస్తుత పరిస్థితిలో స్టే విధించడం సాధ్యం కాదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేస్తూ గతంలో తెలంగాణ రాష్ట్రం దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన డివిజన్ బెంచి విచారణ జరిపింది. కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి ఉన్న వాటాలను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు గాను అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం 1956లోని సెక్షన్ 3 కింద కృష్ణా ట్రిబ్యునల్%-%2కు కేంద్రం అదనపు మార్గదర్శకాలు (టీఓఆర్) జారీ చేసిన నేపథ్యంలో అంతకు ముందు జారీ చేసిన గెజిట్‌పై స్టే విధించాలని తెలంగాణ తరఫు న్యాయవాది వాదించారు. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఎందుకు స్టేను కోరుతున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించగా, గెజిట్ ఇంకా అమల్లోకి రాలేదని బదులిచ్చారు. 'అమల్లోకి రానప్పుడు స్టే ఎందుకు? అలాంటి ఉపశమనం ఇవ్వలేము'అని కోర్టు స్పష్టం చేసింది.

# పేరు పెట్టింది మోదీనే

న్యూఢిల్లీ: దేశమంతటా ఎక్కడ విన్నా 'ఆపరేషన్ సిందూర్' ప్రతిధ్వనులే. అతికినట్టుగా సరిపోయిన ఆ పేరును స్వయంగా ప్రధాని మోదీయే సూచించారు. పహల్గాం దాడిలో ఉగ్రవాదులు పురుషులను మాత్రమే ఎంచుకుని భార్యల ముందే వారిని కాల్చి చంపడం తెలిసిందే. వాళ్లలో లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ భార్య హిమాన్షికైతే కనీసం కాళ్ల పారాణి కూడా ఆరలేదు. పెళ్లయిన ఆరు రోజులకే నూరేళ్లూ నిండిన భర్త మృతదేహం వద్ద ఆమె ఆక్రందన అందరినీ కలచివేసింది. ఉగ్రవాదులు అమాయక మహిళల నుదుటి సిందూరాన్ని తుడిపేసినందున ప్రతీకార చర్యకు ఆ పేరే బాగుంటుందని సూచించినట్టు కేంద్ర వర్గాలు తెలిపాయి. దాడుల విషయంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చిన ఆ యన, ఆపరేషన్‌ను ఆద్యంతం పర్యవేక్షించారు.

ప్రధాని మోదీ సారథ్యంలో బుధవారం కీలక సమావేశాలు జరిగాయి. తొలుత కేంద్ర కేబినెట్, అనంతరం భద్రతా వ్యవహారాలపై కేబినెట్ కమిటీ (సీసీఎస్) భేటీ అయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌ను ముక్త కంఠంతో అభినందిస్తూ కేబినెట్ తీర్మానం ఆమోదించింది. మన సైన్యం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. దాడులు జరిపిన తీరును కొనియాడారు. మరోవైపు కేంద్రం గురువారం ఉదయం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది.

## అజార్ కుటుంబసభ్యులు హతం

లాహోర్: పాకిస్తాన్‌లోని బహావల్పూర్ నగరంలో భారత్ జరిపిన దాడుల్లో ఉగ్రసంస్థ జైషే మొహమ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆయన కుటుంబంలో పది మంది హతమయ్యారు. ఈ వివరాలను స్వయంగా ఆయనే పాకిస్తాన్ మీడియాకు వెల్లడించినట్లు సంబంధిత ప్రకటన పేర్కొంది. బహావల్పూర్‌లోని జామియా మసీద్ సుభాన్ అల్లాహ్ శిబిరం సముదాయంపై భారత్ జరిపిన క్షిపణి దాడిలో అజార్ సోదరి, ఆమె భర్త, అజార్ మేనల్లుడు, అతని భార్య, మరో మేనల్లుడు, ఉమ్మడి కుటుంబంలోని ఐదుగురు చిన్నారులు చనిపోయారు. వీరితోపాటే అజార్‌కు అత్యంత సన్నిహితమైన వ్యక్తి, అతని తల్లి, మరో ఇద్దరు వ్యక్తులూ మరణించారు. ఈ దాడిలో గాయపడిన వారిని దగ్గర్లోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు. 1999లో ఐసీ%-%814 విమానాన్ని హైజాక్ చేశాక దానిని విడిచిపెట్టాలంటే అజార్‌ను వదిలేయాలని హైజాకర్లు డిమాండ్‌చేయడం, తప్పని పరిస్థితుల్లో అజార్‌ను జైలు నుంచి వదిలేయడం తెల్సిందే. విడుదలైన నాటి నుంచి అజార్ పాకిస్తాన్ కేంద్రంగా ఉగ్రకార్యకలాపాలను ఉధృతం చేశాడు. సుభాన్ శిబిరం అలియాస్ ఉస్మానో అలీ క్యాంపస్‌గా పిలుచుకునే ఈ ప్రాంగణాన్ని జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయంగా అజార్ వినియోగించుకుంటున్నాడు. 18 ఎకరాల ఈ ప్రాంతం నుంచే జైషే ఉగ్రసంస్థలోకి కొత్త వాళ్ల రిక్రూట్‌మెంట్లు, విద్వేష బోధన, శిక్షణ, నిధుల సేకరణ తదితర కార్యకలాపాలు కొనసాగుతుంటాయి. 2019 మేలో అజార్‌ను ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది.

# ఉగ్ర తండాలపై

# 'రక్త సిందూరం'

(మొదటి పేజీ తరువాయి)

'ఆపరేషన్ సిందూర్' పేరిట 25 నిమిషాల దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో, అత్యంత కచ్చితత్వంతో ఆపరేషన్ నిర్వహించాయి. ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్‌తో వైమానిక దళం, సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణులతో ఆర్మీ ద్విముఖ వ్యూహంతో ఏక కాలంలో దాడులకు దిగాయి. అత్యాధునిక స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ప్రెసిషన్ బాంబులు, గైడెడ్ బాంబ్ కిట్లు, ఆత్మాహుతి డ్రోన్లతో 9 ఉగ్రవాద శిబిరాలను నామరూపాల్లేకుండా తుడిచిపెట్టేశాయి. వీటిలో ఐదు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉండగా నాలుగు స్వయానా పాక్ గడ్డ మీదే ఉండటం విశేషం! బాలాకోట్ దాడుల మాదిరిగా పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మన ఎయిర్‌ఫోర్స్ అమ్ములపొదిలోని అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాలు సరిహద్దులకు ఇవతలి నుంచే అరగంట లోపే పని ముగించేశాయి.

అర్ధరాత్రి 1:05కు మొదలైన దాడులు 1:30కు ముగిశాయి. ఆ వెంటనే 1:44 గంటలకు రక్షణ శాఖ ప్రకటన విడుదల చేసింది. "కాసేపటి క్రితం ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. పాక్, పీఓకేల్లో నుంచి భారత్‌పై ఉగ్ర దాడులకు వ్యూహరచన చేసిన ఉగ్రవాద మౌలిక వ్యవస్థలపై దాడులు చేశాం. ఉద్రిక్తతలకు తావులేని రీతిలో, పూర్తి కచ్చితత్వంతో కేవలం ఉగ్ర శిబిరాలను మాత్రమే ధ్వంసం చేశాం. పాక్ సైన్యాన్ని, సైనిక వ్యవస్థలను, పౌరులను ఏ మాత్రమూ లక్ష్యం చేసుకోలేదు. లక్ష్యాల ఎంపిక, దాడిలో ఆ మేరకు పూర్తి సంయమనం పాటించాం" అని వెల్లడించింది.

"ఈ రోజు మనం చరిత్ర సృష్టించాం. భారత్ మాతా కీ జై" అంటూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "పహల్గాం బాధితులకు న్యాయం జరిగింది. జైహింద్" అని సైన్యం పేర్కొంది. దాడుల వీడియోను ఎక్స్‌లో ఉంచింది. మృతుల్లో జైషే చీఫ్ అజర్ కుటుంబానికి చెందిన 10 మంది ఉన్నారు. దీన్ని అజర్ కూడా ధ్రువీకరించాడు. జైషే ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడుల్లో వారితో పాటు తన నలుగురు సన్నిహిత




సహచరులు కూడా మరణించినట్టు చెప్పుకొచ్చాడు. పాక్ ప్రేరేపిత ఉగ్ర తండాల పీచమణచేలా అద్భుతంగా సాగిన సైనిక చర్య భారతీయులందరికీ గ్వకారణమంటూ ప్రధాని మోదీ ప్రస్తుతించారు.

భారత దాడుల్లో 26 మందే మరణించారని, 46 మందికి పైగా గాయపడ్డారని పాక్ చెప్పుకుంది. సరైన సమయంలో ప్రతీకారం తీర్చుకుంటామంటూ తొలుత ప్రగల్భాలకు దిగినా కాసేపటికే దిగొచ్చింది. గట్టి ప్రతి చర్యలు తప్పవంటూ బీరాలు పలికిన రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, 'ఇప్పటికైనా ఉద్రిక్తతలు పెరగకుండా భారత్ చూస్తే మేమూ సహకరిస్తాం' అంటూ సాయంత్రానికల్లా మాట మార్చారు. ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో బైసారన్ మైదానంలో 26 మంది పర్యాటకులను లష్కరే ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపడం తెలిసిందే.

**అద్భుత నైపుణ్యం దాడులపై నిపుణులు**

సైన్యం ఆపరేషన్ సిందూర్‌ను అమలు చేసిన తీరును రక్షణ నిపుణులు ఎంతగానో కొనియాడుతున్నారు. ఉగ్ర శిబిరాల పరిసరాల్లోని నివాసాలు తదితరాలకు ఏమాత్రమూ నష్టం జరగకుండా, కేవలం లక్ష్యాలను మాత్రమే నేలమట్టం చేస్తూ అత్యంత కచ్చితత్వంతో దాడులు జరపడం అద్భుతమని చెబుతున్నారు. "పాక్ సైనిక స్థావరాలు, కీలక మౌలిక వ్యవస్థల వంటివాటి జోలికే వెళ్లకుండా సంయమనం పాటించడం నిస్సందేహంగా అద్భుతమైన దౌత్య ఎత్తుగడే. తద్వారా ప్రతీకార దాడులకు దిగేందుకు పాక్‌కు ఎలాంటి సాకూ లేకుండా పోయింది.

పైగా 9 ఉగ్ర శిబిరాల్లో 4 స్వయానా పాక్ భూభాగంలోనే ఉండటంతో ఆ తండాలను దాయాది ఇప్పటికీ పెంచి పోషిస్తోందని నిర్ద్వంద్వంగా నిరూపణ అయింది. దాంతో పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. అంతర్జాతీయ సమాజం ముందు మరోసారి ధూర్త దేశంగా మిగిలింది" అని వారు వివరించారు. దాడులు చేసిన ప్రాంతాల్లో కొన్ని సరిహద్దుల నుంచి ఏకంగా 100 కి.మీ. లోపల ఉండటం విశేషం. తద్వారా పాక్‌లో ఏ లక్ష్యాన్నైనా, ఎప్పుడైనా అత్యంత కచ్చితత్వంతో ఛేదించే సత్తా తనకుందని భారత్‌కు మరోసారి నిరూపించింది.

**25 నిమిషాలు.. 9 లక్ష్యాలు**

దాడుల విషయంలో సైన్యం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించింది. పక్కాగా వ్యవహరించి అత్యంత విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించింది. నిఘా వర్గాలు పక్షం రోజుల పాటు నిరంతరాయంగా శ్రమించి లష్కరే, జైషే తదితర ఉగ్రవాద సంస్థ శిబిరాలతో పాటు ప్రధాన కార్యాలయాల ఆనుపానులను పక్కాగా సేకరించాయి. వాటి ఆధారంగా ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగాయి. సరిహద్దులకు ఆవల క్షిపణి నిరోధక వ్యవస్థలు తదితరాలతో కాచుకుని కూచున్న శత్రు సైన్యం అంచనాలకు అందకుండా వ్యవహరించాయి. సరిహద్దులు దాటకుండానే ఆపరేషన్ నిర్వహించాయి. మురిద్కే, బహావల్‌పూర్‌ల్లోని లష్కరే, జైషే ప్రధాన స్థావరాల్లో ఒక్కోచోట కనీసం 30 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు.

# ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ప్రతి ఉద్యోగికి శిక్షణ

నుంచి డీజీపీ వరకు అందరూ నైపుణ్యాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. బుధవారం సచివాలయంలో ప్రణాళిక, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. 'నేను కూడా నిత్యం మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సామర్థ్యాల పెంపుపై దృష్టి పెడతాను. కొత్త విషయాలు నేర్చుకుంటా. టెక్నాలజీ గురించి తెలుసుకుంటా. సాంకేతికత ద్వారా పాలనతో ఎలాంటి మార్పులు తేవచ్చనేది తెలుసుకుంటాను. ప్రతి ఉద్యోగి శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు. సేవల్లో నాణ్యత పెరుగుతుంది' అని చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం కాగా, నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందిస్తామని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన నివేదికలు ఒకటి జూన్ నాటికి, మరొకటి సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు వివరించారు.దకీలక విధానాలైన జీరో పావర్టీ పీ4, జనాభా నిర్వహణ అంశాలను విజన్‌లో పొందుపరుస్తారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాపులు మే 9తో పూర్తవుతాయని అధికారులు చెప్పారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్లు నెలకొల్పేందుకు 143 స్థలాలు గుర్తించారు. జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చైర్మన్‌గా 25 మందితో కూడిన రాష్ట్రస్థాయి కమిటీ వేస్తారు. దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, సాధికార బృందాలతో పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

# ఈసారి అధికారం మనదే

ఆపేయడంతో పాటు చంద్రబాబు చెప్పింది చేయకపోవడం వల్ల ప్రజలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని వైఎస్సార్‌సీపీ(%జూ=జ్రూ%) అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(%జూ ఘ్రుస్త్రుఅ వీశ్రీష్ట్రుఅ =వనంనఎ%) అన్నారు. ప్రజలు చంద్రబాబు తీరును గమనిస్తున్నారని, ఓటు అనే వారి ఆయుధంతో చంద్రబాబుకు తగిన శాస్తి తప్పదని చెప్పారు. సరైన సమయంలో ప్రజలు, దేవుడు మొట్టికాయలు వేస్తారని.. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయంతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం పార్లమెంటు నియోజకవర్గాల పార్టీ పరిశీలుకులు, రీజినల్ కో%-%ఆర్డినేటర్లతో వైఎస్ జగన్ సమావేశముయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు.. జరుగుతున్న పరిణామాలపై చర్చించి, పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. 'మనల్ని అభిమానించే వారిని కొడుతున్నారు.. ఇబ్బంది పెడుతున్నారు. నన్ను అభిమానించినందుకే కదా.. వీళ్లకు దెబ్బలు తగులుతున్నాయన్నది నన్ను బాధిస్తోంది. వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లకు ఏదైనా జరిగితే ముందు బాధపడేది నేనే. అందుకే జగన్ 2.0లో ఈ మాదిరిగా ఉండదని స్పష్టంగా చెబుతున్నా. మొదటి ప్రాధాన్యత ఉంటుంది' అని స్పష్టం చేశారు. కార్యకర్తల్లో ఇప్పటికే మంచి చైతన్యం వచ్చిందని, కేడర్ ధైర్యంగా నిలబడిందని అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా తాను ఎక్కడికి వెళ్లినా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలి వస్తున్నారని, వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేని వారిని కూడా కక్షలకు గురి చేస్తుండటం పట్ల ప్రజల్లో తీవ్రమైన అగ్రహం ఉందని తెలిపారు. మన ప్రభుత్వ హయాంలో మన పథకాల ద్వారా పేదల నోట్లోకి నాలుగు వేళ్లూ వెళ్లేవని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలు తింటున్న కంచాన్ని చంద్రబాబు లాగేశారని చెప్పారు. వారి కడుపు కొట్టారని మండిపడ్డారు. వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**కూటమి ప్రభుత్వం అనైతిక పనులు**

చంద్రబాబు రాజకీయాలను ఒక దారుణమైన స్థాయికి తీసుకెళ్లారు. రాజకీయాల్లో ఇలాంటి పరిస్థితులు రాకూడదని మన ప్రభుత్వ హయాంలో చాలా కష్టపడ్డాం. చాలా మంది నాయకులను మన పరిపాలనలో కట్టడి చేశాం. తాడిపత్రిలో మున్సిపల్ ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీకి స్వల్ప ఆధిక్యత వచ్చింది. వైఎస్సార్‌సీపీకి 16 వార్డులు, టీడీపీకి 18 వార్డులు వచ్చాయి. కానీ అప్పటి వైఎస్సార్‌సీపీ తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఫలితాన్ని మన వైపు తిప్పుదామని యత్నించారు. కానీ, ఆ రోజు మన ప్రభుత్వంలో మన పార్టీ ఎమ్మెల్యేనే గృహ నిర్బంధం చేశాం. అదే ఇప్పుడు ఏడాది కాలంగా పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి అడుగు పెట్టనీయడం లేదు. కార్యకర్తల ఆస్తులను విధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. చంద్రబాబు రెడ్ బుక్ రాజ్యాంగం, కక్ష రాజకీయాలతో రాజకీయ వ్యవస్థ దారుణంగా తయారైంది. ఈ రోజు 99.99 శాతం గ్రామ స్థాయిలో కేడర్ కూడా నా దగ్గర నుంచి చంద్రబాబు తరహా రాజకీయాలు ఆశిస్తున్నారు. చంద్రబాబునాయుడు 12 నెలల రెడ్ బుక్ రాజ్యాంగం చూసిన తర్వాత ఎమ్మెల్యేలే కాదు, గ్రామ స్థాయి కార్యకర్తలు కూడా నా దగ్గర నుంచి అదే ఆశిస్తున్నారు. కేసులు పెట్టించుకునే పరిస్థితి లేకపోతే రాజకీయాలు చేసే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేకుండా పోయింది.


**అవినీతి కంటికి కన్పిస్తోంది**

రైతులకు ఉచితంగా విద్యుత్ అందించడానికి మనం 'సెకీ' (సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)తో యూనిట్ విద్యుత్ రూ. 2.49కే కొనుగోలు చేశాం. రైతులకు ఉచితంగా పగటి పూటే తొమ్మిది గంటల పాటు, నాణ్యమైన విద్యుత్‌ను 30 ఏళ్ల పాటు అందుబాటులో ఉండేందుకు మనం గొప్ప అడుగులు వేస్తే.. ఇప్పుడు నిస్సిగ్గుగా ఇవాళ వీళ్లు యూనిట్ విద్యుత్ రూ. 4.60కు కొనుగోలు చేస్తున్నారు. సెక్షన్%-%108 ప్రకారం రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) మీద ఒత్తిడి తెచ్చి అమలు చేయించుకున్నారు. మెడ మీద కత్తిపెట్టి వాళ్లతో పని చేయించుకున్నారు. అవినీతి కంటికి కనిపిస్తోంది. గ్రామాల్లో ఇసుక మాఫియా, మట్టి మాఫియా.. అన్నీ స్కాములే. పేకాట క్లబ్బులు దగ్గర నుంచి మొదలు పెడితే.. విచ్చలవిడిగా బెల్టు షాపులు.. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. ఎమ్మెల్యేకు ముట్టజెప్పందే ఏ పనీ కావడం లేదు. పరిశ్రమ నడవాలన్నా, మైనింగ్ యాక్టివిటీ కొనసాగాలన్నా ఎమ్మెల్యే ఆశీస్సులు ఉండాల్సిందే. ఎమ్మెల్యేకు ఇంత, ముఖ్యమంత్రికి ఇంత అని దండుకుంటున్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. ప్రజలు ఓటు వేసి ఐదేళ్లు పాటు వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. అందుకే ప్రజలు గత్యంతరం లేక చూస్తున్నారంతే. సమయం వచ్చినప్పుడు కచ్చితంగా తగిన తీర్పు ఇస్తారు. 2014లో ఇదే కూటమి అధికారంలో ఉంది. ఆ రోజు ఇచ్చిన హామీలను చంద్రబాబు అమలు చేయలేదు. చరిత్ర పునరావృతం అవుతుంది. అప్పుడు కూడా రైతులకు రుణమాఫీ అని కొద్దిగా చేసి ఎగనామం పెట్టాడు.

# భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించిన కూటమి ప్రభుత్వం

### పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె ప్రత్యేక చొరవతో సత్యసాయి కి అరుదైన గౌరవం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు



పుట్టపర్తి,వజ్ర భారతి మే 06:- పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి,మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ప్రత్యేక విన్నపంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్, బాబు సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రత్యేకంగా కలిసి విన్నవించడం జరిగింది.అంతే కాకుండా ఎమ్మెల్యే విన్నపం మేరకు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రత్యేక చొరవ తోడు కావడంతో,కూటమి ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించి, జీవో మంజూరు చేసినందుకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరఫున, అలాగే సత్యసాయి బాబా యావత్ భక్తుల తరఫున,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో,ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను,రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానే సత్యప్రసాద్,జిల్లా కలెక్టర్ చేతన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 11న రామచంద్రపురంలో జాబ్ మేళా

### పలు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 7: రామచంద్రపురం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలోని ఉపాధిభవన్లో ఈనెల 11న (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివిన 18 నుండి 26 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులు. ఇంటర్వ్యూలో ఎంపికైన వారు శ్రీసిటీ, తడ, తిరుపతిలో పనిచేసే విధముగా .14,800 నుండి .17,600 వరకు జీతం, షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో బ్లూ స్టార్, కోల్గేట్, డైకిన్, పానాసోనిక్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, ఏషియన్ ఆటో పార్ట్స్ వంటి సుమారు 6 కంపెనీలలో ప్రొడక్షన్ ఆపరేటర్లుగా పని చేయాల్సి ఉంటుంది.అలాగే టెన్త్,ఇంటర్, డిగ్రీ,ఐటిఐ డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుండి 35 సంవత్సరాల లోపు పురుష అభ్యర్థులకు .15,000 నుండి .20,000 జీత%శీ%, ఉచిత వసతి మరియు షిఫ్ట్ సమయంలో భోజన, రవాణా సదుపాయంతో అనంతపురం జిల్లా పెనుగొండలో పని చేసే విధముగా కియా మోటార్స్ లో ప్రొడక్షన్ మరియు క్వాలిటీ డిపార్ట్మెంట్ లో ఆపరేటర్ లుగా పనిచేయుటకు కావలెను.అలాగే ఐటిఐ ఫిట్టర్, డిప్లమా ఇన్ మెకానికల్, కెమికల్, ఎలక్ట్రానిక్స్, ఇంటర్, బిఏ, బీకాం చదివిన 18 నుండి 25 పురుష అభ్యర్థులకు, బీఎస్సీ, ఎంఎస్సీ కెమిస్ట్రీ చదివిన 18 నుండి 25 సంవత్సరాల లోపు అభ్యర్థులకు హైదరాబాద్ లో పని చేయు విధముగా రూ.1.6 లక్షల నుండి 2.8 లక్షల వార్షిక వేతనంతో హెటిరో లాబ్స్ నందు జూనియర్ ఆపరేటర్/కెమిస్ట్/ఇంజనీర్/ట్రైనీ ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 95154 81671 లో సంప్రదించాలని కోరడమైనది.

# జిల్లా కలెక్టర్ రెండు రాష్ట్రస్థాయి రెడ్ క్రాస్ అవార్డులకు ఎంపిక

### విజయవాడ రాజ్ భవన్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణికి ఆహ్వానం

### ఈనెల 8న రాష్ట్ర గవర్నర్ చేతులు మీదుగా అవార్డులను అందుకోనున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, వజ్రభారతి ,మే 07,పశ్చిమగోదావరి, జిల్లా , ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు చదలవాడ నాగరాణి అందించిన అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా 2023-24, 2024-25 సంవత్సరాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ రెడ్ క్రాస్ అవార్డులతో సత్కరించడానికి ఎంపిక చేయడం జరిగింది.దీనిని పురస్కరించుకొని ఈనెల 8వ తేదీ ఉదయం 11:00 గంటలకు విజయవాడ రాజ్ భవన్లో నిర్వహించే ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం , ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకలలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ నజీర్ నుండి అవార్డును అందుకోవాలని కోరుతూ రాజ్ భవన్ నుండి ఆహ్వానాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందుకోవడం జరిగింది.జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయిలో రెండు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవార్డులను పొందడం ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు.



# ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐయస్ఏ) ఆధ్వర్యంలో అల్లూరి 101 వర్ధంతి

తణుకు , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు విద్యార్థులకి ఆదర్శవంతం కావాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐయస్ఏ) జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి పిలుపునిచ్చారు ఈ మేరకు బుధవారం తణుకులో స్థానిక ఎంపిఎస్ డిగ్రీ కళాశాలలో అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏ ఐ యస్ ఏ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు విద్యార్థులకు ఆదర్శం కావాలని వారు పిలుపునిచ్చారు .బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడిచ్చిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని వారు తెలిపారు ఈయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యయనమని సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దానికోసం తమ ప్రాణాలను అర్పించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని వారు తెలిపారు 1924 మే 7 న చింతపల్లి అడవులలో కొయ్యూరు గ్రామంలో బ్రిటిష్ వారు సీతారామరాజు ను బంధించి ఒక చెట్టుకి కట్టి కాల్పుల ద్వారా ఉరి తీసారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి వెంకటేష్, కే గంగాధర్ , సిహెచ్ కరుణాకర్ , వై సత్యసాయి , పి హర్ష పాల్గొన్నారు.

# క్రీడా పరికరాలు పంపిణీ చేసిన వాల్మీకి సంఘం మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవేణి



ఓడి చెరువు,వజ్ర భారతి మే 07:-శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు మండల పరిధిలోని,మిట్టపల్లి గ్రామంలోని క్రీడాకారులకు, వాల్మీకి సంఘం జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నాగవేణి, యువకులకు క్రికెట్ కిట్టు,వాలీబాల్ కిట్టు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ, రాబోవు రోజుల్లో యువకులు మంచి విజయాలు సాధించి,ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని, క్రీడాకారులకు ఎలాంటి సహాయం కావాలన్నా,తనవంతు సహాయం తప్పక చేస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల విద్య భవిష్యత్తు కోసం ఒక్క అడుగు ప్రభుత్వ పాఠశాల వైపు వెయ్యండి .. నరసాపురం డివైఈఓ డి మురళి సత్యనారాయణ

**పెనుమంట్ర , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పిల్లల విద్య భవిష్యత్తు కోసం ఒక్క అడుగు ప్రభుత్వ పాఠశాల వైపు వెయ్యాలని నరసాపురం డివైఈఓ డి మురళి సత్యనారాయణ విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం పెనుమంట్రలో విద్యార్థులను అడ్మిషన్ దరఖాస్తులను ఆయన స్వీకరించారు. వీలైనంత వరకు చదువుకునే ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రు చదివించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోయే ఆర్థిక సంవత్సరంలో విద్యార్థులు చదువుకునేందుకు కావాల్సిన పాఠ్యపుస్తకాల భద్రపరచు గదిని పరిశీలించి వర్షం వ్యక్తం చేశారు . అదేవిధంగా సమ్మర్ రెమిడీయల్ క్లాసులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఉంగరాల నాగేశ్వరరావు, ఎంఈఓ 1 లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు

### బాలవికాస్ దినోత్సవంగా ఘనంగా





**నిడదవోలు, వజ్ర భారతి, ప్రతినిధి మే 7:** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని శాంతినగర్లో ఉన్న శ్రీ సత్యసాయి సేవా మందిరంలో మాతృశ్రీ ఈశ్వరమ్మ వర్ధంతి వేడుకలు మంగళవారం రోజున భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మికంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాలవికాస్ దినోత్సవాన్ని కూడా పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 4:45 గంటలకు ఓంకారం, నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5:30 గంటలకు బాలవికాస్ విద్యార్థులచే వేదపాఠనం, సంకీర్తన, పద్యాలు, పద్యసూక్తులు, కోలాటం, నాటికలు, నృత్యాలు నిర్వహించబడ్డాయి. పిల్లలు అందించిన ప్రదర్శనలు మాతృత్వాన్ని, మానవత్వాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువు పద్మావతి మాట్లాడుతూ, "బాలవికాస్ ఒక విద్యా విధానం కాదు, అది జీవనశైలిని మలచే మార్గం" అని పేర్కొన్నారు. 1968లో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, ఇది పిల్లల్లో మానవీయ విలువలను %-% సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస %-% పెంపొందించే లక్ష్యంతో సాగుతోందన్నారు. మరొక గురువు జ్యోతి ప్రసన్న మాట్లాడుతూ, ఈశ్వరమ్మ సేవలు స్మరించుకుంటూ జరిగిన ఈ వేడుకలు మార్గదర్శకత్వానికి ప్రతీకగా నిలిచాయని తెలిపారు. అనంతరం బాలవికాస్ పిల్లలచే మాతృపూజ నిర్వహించగా, స్వామివారికి హారతి సమర్పించి ప్రసాదాన్ని వితరించారు. కార్యక్రమంలో కన్వీనర్ అడపా సూర్య చంద్రరావు, బి.జి. శ్రీకంటయ్య, ఎం.పి. కృష్ణయ్య, సాయిరాం, మాణిక్యాలరావు, మహేష్, సురేష్, భాస్కరరావు తదితరులు, బాలవికాస్ గురువులు పద్మ, జ్యోతి, వేణు, రత్నం, మణి, నాగమణి, సుజాత, ఆదిలక్ష్మి మయూరి పాల్గొన్నారు. బాలవికాస్ పిల్లల తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# భారత్ కు మరింత శక్తిని ఇవ్వాలి

### వీరేశ్వర స్వామి వారికి కమలానంద భారతి ప్రత్యేక పూజలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. వజ్ర భారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 7, ముమ్మిడివరం నియోజకవర్గం ఐ పోలవరం మండలం మురమళ్ల: పహల్గమ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపట్టిన ప్రతీకార చర్య విజయవంతమవ్వాలని . పాక్ ముష్కరులు మట్టుపెట్టే శక్తి, మనోధైర్యం భారత సైనికులకు పరమేశ్వరుడు ప్రసాదించాలని వీరేశ్వర స్వామి వారిని వేడుకొన్నట్లు విజయవాడ భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలనంద భారతి మహా స్వామి అన్నారు. బుధవారం మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ చరిత్ర, ఆదాయ వివరాలు అడిగి తెలుకొన్నారు. తొలుత వీరికి సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వనాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు ప్రత్యేక దర్శనం అనంతరం దుశ్శాలువతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, వేద ఆశీర్వచనం అందించి సత్కరించారు. వీరేశ్వర గోకులం సందర్శించి గోవులకు దానా అందించారు. ఆలయ వాతావరణం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# పేదల ఇళ్ళు కూల్చివేతను నిరసిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ కూల్చిన ఇళ్ళ శిథిలాలపై నిరాహార దీక్ష

**పాలకోడేరు , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పేదల ఇళ్ల కూల్చివేత సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం అన్నారు.మన్యం పోరాట విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా పాలకోడేరు అల్లూరి సీతారామరాజు నగర్ లో పేదల ఇళ్ళు కూల్చివేతను నిరసిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి గోపాలన్ సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కూల్చిన ఇళ్ళ శిథిలాలపై నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షను సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మంతెన సీతారాం ప్రారంభించి తొలుత అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి గోపాలన్ కు సిపిఎం కండువాను వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంతెన సీతారాం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పుట్టింది మోగల్లు గ్రామానికి దానికి ఆనుకుని ఉన్న అల్లూరి సీతారామరాజు నగర్ పేదల ఇళ్లను దుర్మార్గంగా బుల్డోజర్లతో కూల్చి సీతారామరాజు ఆశయాలను తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనా ఉండి నియోజకవర్గం లో పేదల ఇల్లు ధ్వంసం ఆపాలన్నారు. దీక్షలో కూర్చున్న జె ఎన్ వి గోపాలన్ మాట్లాడుతూ రాజు కాలువ పేదల ఇల్లు వల్ల కలుషితం అవుతుందనే ది వాస్తవం కాదన్నారు. కలుషితానికి కారణం ఏమిటి అనేది నిపుణుల కమిటీ ద్వారా తేల్చాలని డిమాండ్ చేసారు . రఘురామకృష్ణంరాజుకి అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే కాలుష్య నివారణ




కి ఎటువంటి చర్యలు చేపట్టా లో తెలుసుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు . ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రఘురామ కృష్ణంరాజు అరాచకాలను కంట్రోల్ చేయకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి. గోపాలన్ చేపట్టిన ఈ నిరహార దీక్షకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాతపాటి హరికుమార్ రాజు, పట్టణ పౌర సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎం వైకుంఠ రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బాలం విజయ్ కుమార్ లు మద్దతుగా సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కం శెట్టి సత్యనారాయ, కే.క్రాంతి బాబు, శేషపు ఆశ్రియ్య,

కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ ధర్మేంద్ర పుచ్చకాయల రత్నం రాజు, జిల్లా సెక్రెటరీ కొర్ర శ్రీనివాస్ యాదవ్, సిపిఎం భీమవరం పట్టణ నాయకులు బొక్క సత్యనారాయణ, పాలకోడేరు మండల నాయకులు దున్న మరియమ్మ, బాధితులు మల్లుల దుర్గారావు, పెచ్చెట్టి సత్యనారాయణ, దొంగ నాగరాజు, మెట్టా రామారావు, మల్లుల పద్మ, పైడి ఆదిలక్ష్మి, జోగి నాగలక్ష్మి, గుడాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ జగన్మోహన్రెడ్డితో భేటీ అయిన నరసాపురం పార్లమెంటు పరిశీలికులు ముదునూరి

**ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 7:**తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డితో నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాద పూర్వక భేటీ అయ్యారు.పార్లమెంటులో ఏడు అసెంబ్లీ నియోజవర్గాల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని,రీజినల్ కో-ఆర్డినేటర్ల సూచనలతో జిల్లా పార్టీ అధ్యక్షులు,నియోజకవర్గం సమన్వయకర్తలతో సమన్వయం చేసికుంటూ నరసాపురం పార్లమెంట్లో పార్టీని ముందుకు నడిపించాలని అలాగే పార్లమెంటులో ఉన్న ఏడు స్థానాల్లో గెలుపులో మీ పాత్ర చాలా కీలకమైందంటూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల మీద నిరంతరం పార్లమెంట్ పరిశీలకులుగా,జిల్లా పార్టీ అధ్యక్షులు,అసెంబ్లీ నియోజవర్గ సమన్వయకర్తలతో,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిపి ప్రజల పక్షాన పోరాడాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచించారని తెలిపారు.

## మేడిశెట్టి సూర్యకిరణ్ ఆధ్వర్యంలో జనసేన క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ



**శంఖవరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఎం. రాజశేఖర్,) మే, 67:-**

కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం రాఘవేంద్ర రెసిడెన్సీలో జనసేన పార్టీ క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్ల పంపిణీ జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) ఆధ్వర్యంలో జరిగింది.జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నుంచి వచ్చిన పార్టీ ప్రతినిధులు అక్షయ్, సాయి సమక్షంలో మంగళవారం రాత్రి పార్టీ సభ్యత్వం చేసిన క్రియా వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబీ),జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు కరణం సుబ్రహ్మణ్యం, మండల పార్టీ అధ్యక్షుడు గాబు సుభాష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 76 మంది క్రియాశీలక సభ్యత్వం చేసిన వాలంటీర్లు ఉన్నారని వారు నమో చేసిన 9000 కి పైగా సభ్యత్వం కిట్లను వారికి మాత్రమే అందజేయడం జరుగుతున్నదని, క్రియా వాలంటీర్లు అందరూ కూడా తప్పకుండా వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ప్రతి ఒక్క జన సైనికుడికి ఐడి కార్డులు సకాలంలో పంపిణీ చేయాలని అన్నారు.భవిష్యత్తులో సభ్యత్వం తీసుకున్న ప్రతి జనసైనికుడికి కేంద్ర కార్యాలయం నుంచి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా సమాచారం అందజేయడం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షుడు రామకుర్తి కామేష్, వీర మహిళ దలే జ్యోతి, ప్రత్తిపాడు మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,గంగిరెడ్ల మణికంఠ, పలివెల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి



**మొగల్తూరు, వజ్రభారతి, మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మొగల్తూరులోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళా మండలి ఆధ్వర్యంలో కలిశాలతో గ్రామంలో ప్రదర్శన చేశారు. అనంతరం సంక సీతారామయ్య అనంతపల్లి ముత్యాలరావు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం యువజన సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు అసౌకర్యాలు కలగకుండా సంఘ సభ్యులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాలలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎస్ఎంఆర్ నాగేశ్వరరావు, అనంతపల్లి సాయిరాం, రాజేష్, సీమకుర్తి సతీష్, పెద్దమల్లి తేజ కారుమూరి రమేష్, అనంతపల్లి బాలాజీ, మానేపల్లి చిన్న, గుండు రాజా, ఉదగిరి బుజ్జి, రమేష్, గుండు నాగేంద్ర అనంతపల్లి మురారి, బొడ్డు రజిని, కారుమూరు రత్నకుమారి, సీమకుర్తి అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే7, ముమ్మిడివరం.సిఐటియు కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు కి ప్రజాసంఘాల నాయకులు నివాళు ఆర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రతినిధులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారె%శీ% వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాలుగుని ఆదివాసి బిడ్డలకు అండగా నిలబడి అతి చిన్న వయసులో ప్రాణాలర్పించిన అల్లూరి సీతారామరాజు కి ఘనమైన నివాళులర్పించడం అంటే ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్ళడం ఆయనకు ఇచ్చే గొప్ప నివాళి అన్నారు. బ్రిటిష్ వాడి గుండెల్లో దడ పుట్టించిన మన్యం వీరుడు అని కొనియాడారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జీవిత ఘట్టాలు ఎక్కడా ప్రస్తావించడం లేదని విమర్శించారు. స్వాతంత్ర పోరాటంలో ఒక్కరోజు కూడా పాల్గొనేని గాడ్సే కు గుడికట్టించడం, మహాత్మా గాంధీ చంపింది గాడ్సే తెలిసినప్పటికీ గుడి కట్టడం అంటే సమాజానికి ఏ రకమైన మెసేజ్ తెలియజేస్తున్నారో ప్రజలు మేధావులు గమనించాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో మతోన్మాదం మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా పాలన సాగుతుందని ఇటువంటి విషయాలను మేధావులు అభ్యుదయవాదులు ఖండించాలని అన్నారు. ముందుగా అల్లూరు చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారె%శీ% వెంకటేశ్వరరావు, వీరరాఘవులు పూలమాలు చేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యకర్తలు నిమ్మకాయల వెంకటేష్,కాకి రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొమ్మేటి వీర రాఘవులు, అనసూరి లక్ష్మణరావు, పశ్చిమాల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ తులసి రావు,మండల నాయకులు యల మంచలీ బాలరాజు,నిమ్మకాయల లక్ష్మి,తలుపులమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## డి.వై.ఎఫ్.ఐ,బాలల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి

**ఆచంట , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో నిరుద్యోగులందరికీ నెలకు మూడువేల రూపాయల నిరుద్యోగ భృతి తక్షణమే విడుదల చేయాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ఎస్.వి.ఎన్ శర్మ అన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్దంతి సంధర్భంగా కొత్తూరు సెంటర్ 1వ వార్డు ఉయ్యాలతాళ్ళ వద్ద బుధవారం డి.వై.ఎఫ్.ఐ,బాలల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సభను నిర్వహించారు. తొలుత సీతారామరాజు చిత్రపటానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చుండూరి వెంకటసత్యన్నారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో శర్మ మాట్లాడారు .ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్ ఐ నాయకులు జి.మోహన్ కుమార్,అద్దంకి మణికిరణ్, బాలల సంఘం నాయకులు శ్రీపాద ప్రజ్వల,శ్రీపాద ప్రభవ, తమరాపు జితేంద్ర,తమరాపు మౌనిక,ఐద్వా నాయకురాలు యశోద సత్యవాణి, ప్రజా సంఘాల నాయకులు పి.మోహన్రావు,తోటపల్లి సత్యన్నారాయణ,బండి రంగారావు,మేకా జోష్నిక,మేకా పునర్నవి,ఒబిలిశెట్టి బావేష్,ఎ. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు, తెల్ల దొరల దురాగతాలపై తెగించి పోరాడిన తెలుగు ధీరుడు అల్లూరి సీతరామరాజు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి




భీమవరం, వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాల వేసి, గౌరవవందనం తెలుపుతూ నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాల మౌన ప్రణామం ద్వారా ఆయన త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఒక వ్యక్తి కాదు %-% ఒక భావన. బ్రిటిష్ వారి దుర్మార్గ పాలనను ఎదిరించి, ఆంధ్రా గిరిజనులకు ధైర్యాన్ని, న్యాయాన్ని నేర్పించిన యోధుడు. ఆయన జీవితమంతా ధైర్యం, త్యాగం, దేశభక్తితో నిండిపోయినది. అల్లూరి త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలి. పోలీసు శాఖకు ఆయన ఆదర్శనీయుడు. ప్రజల సేవలో, న్యాయ పరిరక్షణలో, పోలీస్ వ్యవస్థ ఆయన విలువలతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు, భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.జయసూర్య , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి అధ్యక్షతన సాదారణ సమావేశం



**పెనుగొండ, వజ్రభారతి ,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పెనుగొండ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం సర్పంచ్ నక్కా శ్యామలా సోని శాస్త్రి అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశం నందు 15 మంది వార్డు సభ్యులు హాజరై సదరు సమావేశంలో 39 తీర్మానం లు ప్రవేశపెట్టడం జరిగింది .39 తీర్మానలు అన్ని వార్డు సభ్యులు అందరు ఆమోదించారు.ఈ సమావేశంలో బాలం కనకదుర్గ , రెండో వార్డు సభ్యులు చెవ్వూరు శ్రీదేవి , మూడో వార్డు సభ్యుడు కాకి ప్రభాకర్ , నాలుగో వార్డ్ సభ్యులు వెంద్ర మంగ , ఐదో వార్డు సభ్యులు పులిగోరు రవికుమార్ , ఆరో వార్డు సభ్యులు బండారు కృష్ణమూర్తి , ఏడవ వార్డు సభ్యులు చావటపల్లి మంగతాయారు , ఎనిమిదో వార్డు సభ్యులు ఆదిరెడ్డి సన్యాసిరావు , తొమ్మిదో వార్డు సభ్యులు మండ ప్రసాద్ , పదో వార్డు సభ్యులు స్వాతి హేమ , 11వ వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి , 12వ వార్డు సభ్యులు దొమ్మేటి దేవి , 13 వార్డు సభ్యులు పూతినీడి శ్రీనివాసరావు , 14 వ వార్డు సభ్యులు పిల్లి చాముండేశ్వరరావు , 19వ వార్డు మెంబర్ , చిట్టూరి పూర్ణ చంద్రశేఖర్ , 20 వార్డు మెంబర్ , అయినవల్లి పద్మావతి పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పాలకొల్లు విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభోత్సవ సభలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ

పాలకొల్లు.మే 7. వజ్రభారతి ప్రతినిధి (కొట్టి రామం). రాష్ట్ర ప్రజలు కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ మంచి ప్రభుత్వాలను ఎన్నుకున్నారని ప్రజల ఆలోచనల కనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. పాలకొల్లు, యలమంచిలి మండలం కొంతేరు లలో బుధవారం మూడు అభివృద్ధి పనులకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమాలలోను,పాలకొల్లు రూరల్ నాగరాజు పేటలో రెండు కోట్ల 83 లక్షల వ్యయంతో నిర్మించిన 33 / 11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలలోను పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాజధాని నిర్మాణం అభివృద్ధి పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం మూడు రాజదానుల పేరుతో అమరావతిని మూలన పెట్టిందని అభివృద్ధిని అటకెక్కించిందని అన్నారు. రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వం నడిచిందని ప్రజల సంపద దోచుకున్నారని మంత్రి విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ రాష్ట్రంలో రైల్వే లైన్ లకు ప్రాజెక్టులకు అమరావతి రాజధాని నిర్మాణానికి మూడు లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ను అగ్ర రాష్ట్రాలలో ఒకటిగా తీర్చిదిద్దాలని అమరావతిని అత్యున్నతమైన రాజధానిగా చేయాలని చంద్రబాబు లక్ష్యానికి పవన్ కళ్యాణ్ తోడు నిలవగా ప్రధాని మోడీ వారి ఆశయాలను నెరవేర్చే దిశగా సహకరిస్తున్నారన్నారు. మంత్రి రామానాయుడు నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్నారని అటువంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం, ఆయన మంత్రిగా రావటం పాలకొల్లు నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పాటు అభివృద్ధినివిడనాడిందని వైసీపీ ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నాయకులను ప్రజలను చాలా ఇబ్బందులు గురి చేశారని అన్నారు. ఆ సమయంలో పాలకొల్లుకు రామానాయుడు ఎమ్మెల్యేగా ఉండటం వలన ఆయన మీకు అండగా ఉన్నారన్నారు. ఇటీవల కొందరు కూటమి నాయకుల, కార్యకర్తల కాళ్లు చేతులు నరికేస్తాం అంటూ మాట్లాడుతున్నారని కూటమి నాయకులు కార్యకర్తల వంక చూస్తే కళ్ళు పీకేస్తామని ఆయన హెచ్చరించారు. కూటమి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు తాము అండగా ఉంటామని కూటమి ప్రభుత్వం సుస్థిరంగా



మరింత ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు. విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆక్వా రైతులు గత ప్రభుత్వం హయాంలో చాలా ఇబ్బందులు గురయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మీ ప్రాంతం ఆక్వా రైతుల గురించి తనకు మంత్రి పదవి ఇచ్చినప్పుడే వివరించి ఆక్వా రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని తెలిపారన్నారు. అక్వా రైతులకు విద్యుత్ యూనిట్ కు రూ.1-50 వంతున సరఫరాకు ఆలోచన చేస్తున్నామని త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ పథకం ప్రారంభిస్తారని అన్నారు. గత ప్రభుత్వంలో కిలోమీటర్ రోడ్డు వేయలేదని, ప్రాజెక్టులు మరమ్మత్తులను చేపట్టలేదని మంత్రి అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే కూటమి ప్రభుత్వం నాగార్జున సాగర్,గుండ్లకమ్మ ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇరిగేషన్ మంత్రి రామానాయుడు పోలవరం ప్రాజెక్టు పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. 220 కెవి. విద్యుత్ కేంద్రం నిర్మాణానికి రూ.250 కోట్లు వ్యాయామవుతుందని మంత్రి రామానాయుడు కోరిక మేరకు పాలకొల్లు నియోజకవర్గం లో లో వోల్టేజ్ సమస్య తీర్చడానికి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నదని నియోజకవర్గంలో నిరంతర శ్రామికుడిగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న మంత్రి రామానాయుడుని అభినందిస్తున్నానన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు మాట్లాడుతూ మంత్రి నిమ్మల రాజకీయాలనుంచి వ ఆయనను పాలకొల్లు నియోజకవర్గం ప్రజలు ఎప్పుడూ వదలరని ఎప్పటికీ వదలరని అన్నారు ఎంత జిల్లా కలెక్టర్ మంత్రి రామానాయుడు పనిచేస్తారని నియోజకవర్గంలో ఆపదలు బట్టలు ఆదుకోవటానికి ఆయన ముందు ఉంటారని అన్నారు జిల్లాలో విద్య ఆరోగ్యము వ్యవసాయం మహిళల ఆర్థిక అభివృద్ధి డిఆర్డిఏ నగ్మా అభివృద్ధికి మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లాలో తమకు తోడుగా నిలుస్తున్నారు అని అన్నారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటిస్తే నిలుపుకుంటున్నదని హామీ ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలని ఒక్కొక్కటిగా చేస్తున్నామని అన్నారు ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విలువలతో కూడిన రాజకీయాలు నడుపుతారని ప్రజాసంపదను కాపాడటానికి సృష్టించడానికి అభివృద్ధిలో నడిపించడానికి ప్రాధాన్యత ఇస్తుంటారని అన్నారు పాలకొల్లు విద్యుత్ గూగుల్ పేజీ సమస్య రాకుండా ఇప్పుడు నిర్మించిన విద్యుత్ చేసిన తో పాటు మరొక 20 30 కే.వి సబ్స్టేషన్ నిర్మించబోతున్నామని పాలకొల్లు నియోజకవర్గం లో తీసుకుంటున్నామన్నారు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి నియోజకవర్గం జిల్లా నాయకులు టిడిపి నాయకులు కోడి విజయభాస్కర్ పెచ్చుట్టి బాబు 12 విజయ రమణి గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు జనసేన నాయకులు భాను నరసయ్య తుల రామలింగేశ్వరరావు తదితర టిడిపి బిజెపి జనసేన నాయకులు విద్యుత్తు శాఖ అధికారులు కే రఘునాథ్ ఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఎంజాయ్ ఎం. రాజశేఖర్) మే,7:-** ఏలేశ్వరం మండలం రమణయ్యపేట, మార్కండేయపురం గ్రామాలలో త్రాగునీటి సౌకర్యానికి సుమారు మూడు లక్షల రూపాయల వ్యయంతో రెండు నూతన బోర్వెల్ లకు ఎమ్మెల్యే సత్య ప్రభ చేతుల మీదుగా బుధవారం శంకుస్థాపన చేపట్టారు. అనంతరం ఏలేశ్వరం వెలుగు కార్యాలయం నందు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా ప్రారంభించారు.ఏలేశ్వరం మండల పరిషత్ కార్యాలయం నందు రైతులకు సుమారు 26 లక్షల రూపాయల వ్యయంతో వ్యవసాయ పనిముట్లను ఆయా రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని



సమస్యలపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అభినందించారు.మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని దానిలో భాగంగానే మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని 90 రోజులపాటు నిర్వహించి అనంతరం 25000 విలువచేసే కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేయనున్నామని అన్నారు.రైతులను అన్ని విధాల ఆదుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,దానిలో భాగంగానే సబ్సిడీలపై రైతులకు అవసరమగు వ్యవసాయ పనిముట్లను అందజేశామని ఎమ్మెల్యే అన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు.నేను రెండు నెలలు అనారోగ్యం రీత్యా ప్రజలలో లేకపోయినా పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేస్తూ ప్రజా మన్ననలు పొందారని వారందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఎంపీడీవో సూర్యనారాయణ,జనసేన నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),సూతి బూరయ్య,పసల సూరిబాబు, చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,బుద్ధ సూర్యప్రకాష్,మైరాల కనకారావు,కొప్పుల బాబ్జి, అలకరాజు,బ్యాంకు రాజు, శ్రీధర్,జిగటాపు సూరిబాబు, పలివెల వేంకటేశ్వరరావు, పలివెల శ్రీను,గంగిరెడ్ల మణికంఠ,,కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్బంగా భీమవరం సీపీఐ ఆఫీసులో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీపీఐ

భీమవరం, వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి, జిల్లా, ప్రతినిధి : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటపటిమ, దేశభక్తి అందరికీ ఆదర్శం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా బుధవారం భీమవరం సీపీఐ జిల్లా కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి భీమారావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ అల్లూరి 27 ఏళ్ళ వయసులో దేశ స్వాతంత్ర పోరాటంలో వీరోచితమైన పాత్ర నిర్వహించారన్నారు. విశాఖ, అడ్డతీగల తదితర మన్యం ప్రాంతాల్లో గిరిజనులను దోచుకుంటూ చిత్రహింసలకు గురిచేస్తున్న బ్రిటిష్ అధికారుల తీరుకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్యపరచి



యుద్ధవిద్యలు,గెరిల్లా పోరాట పద్ధతులు నేర్పించి పోరాటాలకు సన్నద్ధ పరచి బ్రిటిష్ వారిని గడగడలాడించారన్నారు. బ్రిటిష్ పాలనలో గిరిజనుల దోపిడీకి వ్యతిరేకంగా వారి హక్కుల కోసం ఆనాడు అల్లూరి పోరాడారని కానీ నేడు స్వపరిపాలనలోను గిరిజనులు ఎలాంటి హక్కులు లేకుండా దోపిడీకి గురవుతున్నారన్నారు. అడవులను విధ్వంసం చేస్తూ గిరిజనుల జీవించే హక్కు హరించి వేస్తున్నారన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపద కార్పోరేట్ లకు అప్పచెప్పేందుకే వందలాది మంది అమాయక, ఆదివాసీ గిరిజనులను నక్సలైటులుగా ముద్రవేసి హతమారుస్తున్నా రన్నారు.అడవుల్లో ఆదివాసీ గిరిజనులు లేకుండా చేస్తూ అల్లూరి ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తున్నారన్నారు. గిరిజనుల హక్కులు పరిరక్షణే అల్లూరికి మనం అర్పించే నిజమైన నివాళి అంటూ భీమారావు జోహార్లర్పించారు.సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. సీతారాం ప్రసాద్, జిల్లా సమితి సభ్యుడు మల్లుల శ్రీనివాస్, ప్రజానాట్యమండలి గాయకుడు ఎన్. చంటిరాజు, అభ్యుదయ రచయితల సంఘం నాయకుడు వేల్పుల నాగేశ్వరావు అల్లూరికి నివాళులర్పించారు.

# రైతులందరూ రైతు సేవా కేంద్రంలో మీ పేరును నిర్ధారించుకోండి...

## వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు



మండలంలో ఉన్న రైతులందరూ మీ రైతు సేవా కేంద్రాల వద్ద మీ పేర్లను నిర్ధారించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. ఆధార్ కార్డు జిరాక్స్ , పాస్ బుక్ జిరాక్స్ లేదా వన్ బి అడంగల్ జిరాక్స్ మరియు ఫోన్ నెంబర్ తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈనెల 20 లోపు మీ పేర్లను నిర్ధారించుకోవాలని ఆయన తెలిపారు.

# పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ కు ప్రత్యేక జీవో విడుదల చేయాలి

## ఏపీ జాయింట్ యాక్షన్ కమిటీ



**అమరావతి / కొవ్వూరు, వజ్ర భారతి:** ఏపీలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియకు పదోన్నతుల్లో తక్షణమే జీవో విడుదల చేయాలని ఏపీ జేఏసీ జోనల్ చైర్మన్ జొన్నకూటి వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం అమరావతిలోని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామినీ కలిసి ఉద్యోగ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు కొడమంచిలి సత్యనారాయణ మాట్లాడుతూ ఏపీలో ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేసేందుకు విడుదల చేసిన గెజిట్ లో పదోన్నతి ప్రక్రియలో రిజర్వేషన్ అమలు చేయాలని ఉంది, కానీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.46లు పదోన్నతి ప్రక్రియను మరిచారన్నారు. దీని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఉద్యోగులు పదోన్నతిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియపై రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన చేసి బుధవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావుతో పలువురు మంత్రుల ఓఎస్డీలకు వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని ఉపాధ్యాయ నాయకుడు దున్న దుర్గారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బొల్లిపో మధు శేఖర్, ముప్పిడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సమస్యకు పరిష్కారం....

తాళ్లపూడి, వజ్ర భారతి మే 7: ప్రభుత్వం ప్రతి సోమవారం జరిపే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో పదే పదే దరఖాస్తులు పెడుతూ అపరిష్కృతంగా ఉన్న ఆర్జీలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే కార్యక్రమాల లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన రెబ్బా ప్రగడ సాయి కృష్ణ అనే వ్యక్తి ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం జరిపినట్లు తాళ్లపూడి ఇంచార్జి తహసీల్దార్ భారతి పేర్కొన్నారు. ఆయన మూడు సమస్యలను ఎదుర్కుంటుండగా, స్వంత భూమి 1.55 సెంట్లు ప్రభుత్వ భూమి గా గుర్తింపడ్డదని ఫిర్యాదు కాగా జిల్లా కలెక్టర్ పరిధి లో పరిష్కార దిశలో ఉందని, గ్రామం లో 205/2 సర్వే నెంబర్ లో సుబ్బరాజు చెరువు 6 సెంట్లు ఆక్రమణలకు గురైందన్న చెరువు స్థలాన్ని గుర్తించి ఆక్రమణలు తొలగించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖ అధికారులతో కలిసి చర్యలు తీసుకున్నామని ఇంచార్జి తహసీల్దార్ తెలిపారు.

# జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడాన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కొనియాడారు. బుధవారం అల్లూరి వర్ధంతి సందర్భంగా భీమవరం జువ్వలపాలెంరోడ్డు లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కాంస్య విగ్రహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సంఘసంస్కర్త కంతేటి వెంకటరాజు, లైన్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ఉద్దరాజు గాదిరాజు సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నా పేరు చెప్పి దందాలకు పాల్పడితే సహించేది లేదు : ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి( వజ్ర భారతి) మే 07 ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమక్షంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూనా పేరు చెప్పి మోసాలకు పాల్పడుతున్న మరియు ఇతర పనులు చేస్తామని ప్రజలను మోసం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిని సహించేది లేదని బాలరాజు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. పార్టీలో ఉంటూ తన పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిని పార్టీ నుంచి తొలగించడానికి కూడా వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు. తన పేరు చెప్పి బెట్టింగులు, జూదాలు, భూకబ్జాలు, దందాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. పోలవరం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ ఉంటే కొంతమంది కేటుగాళ్లు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తన పేరు చెప్పి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 8978989476 కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బాలరాజు హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా తనకు తెలియజేయాలని అన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతలను కాపాడటానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.అక్రమాలకు పాల్పడే వారిని వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో అవినీతిని నిర్మూలించడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలియాజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, మండల అద్యక్షులు పసుపులేటి రాము,కోలా మధు,మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పండుగగా శ్రీ సత్యసాయి జయంతి వేడుకలు

### ఫలించిన పుట్టపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషి

### హర్షం వ్యక్తం చేస్తున్న శ్రీ సత్యసాయి బాబా భక్తులు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు: నల్లమాడ,వజ్ర భారతి మే 07:-శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండల కేంద్రలోని,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు స్వగృహములో ఏర్పాటు చేసిన, సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలను,రాష్ట్ర పండుగ గుర్తించి జీవోను విడుదల చేసిన శుభ సందర్భంగా,మండల తెలుగుదేశం నాయకులు వర్షం వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏ నిర్ణయం తీసుకున్న రాష్ట్రం అభివృద్ధి చెందాలని రాష్ట్రాన్ని అగ్ర పతంలో నిలిపి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలన్నదే వారి లక్ష్యమని, వారి నిర్ణయాల వలన మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని,అభివృద్ధి చెందాలని ఆదర్శంగా ఉన్న ఏకైక నాయకుడు, చంద్రబాబు నాయుడు అని వారు పేర్కొన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ముందు చూపుతోనే,ఇది సాధ్యమైందని,ఎమ్మెల్యే ఉన్నత విద్యావంతురాలని వారు ప్రజల కోసం ఏ నిర్ణయం తీసుకున్న, అసెంబ్లీలో ప్రస్తావించి పుట్టపర్తి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతగానో కృషి చేస్తున్నా రని, సింధూర రెడ్డి ఈ విషయంపై అసెంబ్లీలో ప్రస్థావించిన వెంటనే, నారా చంద్రబాబునాయుడు పుట్టపర్తి సమస్యలపై ఆరా తీయడం జరిగిందని, అలాగే ప్రపంచవ్యాప్తంగా సత్య సాయిబాబా సేవలు ఎంతో గుర్తింపు ఉన్నదని,వారి సేవలు గుర్తింపుగా జయంతిని,రాష్ట్ర పండుగగా సత్య సాయి శత జయంతిని ప్రకటించడం పట్ల, పల్లె సింధూర రెడ్డి కృషి ఎంతో ఉందని, రాష్ట్రంలోనే మంచి పేరున్న ఎమ్మెల్యేగా ప్రజల చర్చించుకోవడం మా అదృష్టమని,వారు ఏ నిర్ణయం తీసుకున్న పుట్టపర్తి ప్రజలు శిరసా వహిస్తారని,పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఈ విధంగానే పుట్టపర్తి అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండాలన్నదే వారి లక్ష్యమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,డైరెక్టర్ ఎం నరసింహులు,డి హనుమంత్ రెడ్డి,మహిళా మండల కన్వీనర్ మణికుమారి,అరవింద్ బాబు,కే నరసింహులు,పొరకల అభి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆర్మీ చేస్తున్న కృషి అభినందనీయం

## ఇండియన్ ఆర్మీకు వాసవి మాత ఆశీస్సులు ఉండాలి.. వాసవి మాత జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు, వజ్రభారతి,మే 07:** పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడిని సమర్థవంతంగా ఎదుర్కొన్న ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఇండియన్ ఆర్మీకు వాసవి మాత కటాక్షం ఉండాలని కోరారు. వాసవి మాత జన్మదినం పురస్కరించుకుని తణుకులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని బుధవారం తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దర్శించుకున్నారు. అనంతరం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవమునకు హాజరై ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు పాల్గొనడం జరిగింది,ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాకిస్తాన్ లో ఉగ్రవాదుల స్థావరాలను కూలగొట్టడానికి ఇండియన్ ఆర్మీ చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్నో అన్యాయాలను ఎదుర్కొని నిలబడిన వాసవి మత ఆత్మార్పణం చేసుకొని ఎంతోమందికి ఇలవేల్పుగా ఉన్నారని పేర్కొన్నారు. వాసవి మాత ఆశీస్సులు ప్రజలందరికీ కటాక్షించాలని ఆయన ఆకాంక్షించారు. కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మనోహరం గా వేసవి విజ్ఞాన తరగతులు

**ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 7:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంధాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ వారి ఆదేశముల తో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో, ఏలేశ్వరం గ్రంథ పాలకులు కవికొండల సత్యనారాయణ నేతృత్వంలో, ఏలేశ్వరం శాఖా గ్రంథాలయం నందు, బుధవారం 10వ రోజు వేసవి విజ్ఞాన తరగతులకు. 8.00నుండి.9.00 గం. వరకు కథలు చదువుట మరియు కథలు వ్రాయుట కార్యక్రమం నిర్వహించారు. 9.15నుండి 10.గంవరకు పద్యాలు చదివి, భావాలు చెప్పుట, 10.15 నుండి 11.గం వరకు విశ్రాంతి అధ్యాపకులు ఏ .బి వి. ప్రసాద్ ఇంగ్లీష్ లో కలిపి వ్రాత ఎలా వ్రాయాలో, (కార్సివ్) రైటింగ్ విధానాలు తెలిపారు మోడ్రన్ ఇంగ్లీష్ యొక్క ఆవశ్యకత తెలిపారు. ఉపాధ్యాయులు ఎం .రాము ఈ వేసవి విజ్ఞాన తరగతులను అందరూ విరివిగా ఉపయోగించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 50 మంది విద్యార్థిని,విద్యార్థులకు, గ్రంథ పాలకుడు కవి కొండల సత్యనారాయణ మిఠాయిలు పంచడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులతో పాటు మరియు పాఠకులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా దివ్యాంగుల పిల్లలకు అండగా: ఏపిసి పి.శ్యాంసుందర్




**భీమవరం , వజ్రభారతి మే 07, పశ్చిమగోదావరి జిల్లా , ప్రతినిధి :** తాడేపల్లిగూడెం దివ్యాంగుల విద్యార్థులకు సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యామ్ సుందర్ తాడేపల్లిగూడెం దివ్యాంగుల విద్యార్థులకు సిపిచైర్, వీల్ చైర్, వినికిడి యంత్రాలు అందజేసారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు సమగ్ర శిక్షా అండగా ఉంటుందని దివ్యంగుల పిల్లలకు అవసరమైన ఉపకరణాలు ఉచితంగా అందజేయడంతోపాటు ఈ వివిధ రకాల అలవెన్సు అందజేస్తున్నామని తెలిపారు. భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లలకు అవసరమైన ప్రత్యేక విద్య తో పాటు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ సేవల ఉచితంగా అందజేయబడతాయని అన్నారు . పాఠశాలకు రాలేని దివ్యంగుల పిల్లల ఇంటికి వెళ్లి ప్రతి శనివారము ప్రత్యేక విద్యను అందిస్తున్నామని చెప్పారు .దివ్యాంగుల పిల్లల్ని తల్లిదండ్రులు పిల్లల్లో చైతన్యం కలిగించి చదివించాలని దివ్యాంగుల పిల్లల జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం సహకారంతోపాటు సమాజంలో ప్రతి ఒక్కరు దివ్యాంగుల పిల్లలను గౌరవించి విద్యకు సహాయ సహకారాలు అందించినట్లయితే దివ్యంగుల పిల్లలు అన్ని రంగంలో రాణించగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహిత విద్యా సమన్వయకర్త సిహెచ్ సుబ్రహ్మణ్యం,టి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉపాధ్యాయులు వై పెద్దిరాజు, జగదీష్, సాగర్ దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం చరిత్రలో ఒక్క అధ్యాయనం

### ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి,వజ్ర భారతి మే 07:-** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ జ్యోతి అని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు.అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా,కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో, అల్లూరి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు. అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని, స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఏవో వెంకటనారాయణ, గిరిజన సంక్షేమశాఖ అధికారి మోహన్ రావు,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి,డీపీఆర్ఓ వేలాయుధం, కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సిబ్బంది ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు హాజరైన అన్ని పార్టీల నాయకులు

**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 7:** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేటలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయామానంగా అలంకరించారు.జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్, వాసవి బీటెక్ ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో అమ్మవారి రథంతో గ్రామోత్సవం నిర్వహించారు. రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండ బాబు), వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగార్రాజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, బిజెపి ఇన్చార్జి దాట్ల కృష్ణ వర్మ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవీ మాత మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 108 మంది ఆర్యవైశ్య మహిళలచే వాసవి సహస్ర అష్టోత్తర పూజ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారి కాకి రిషిత భరతనాట్యం నిర్వహించి ఆహుతలను అలరించారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీనివాస రావు (పద్మా సెరామిక్) కుటుంబ సభ్యులు భక్తులకు






అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు పాఠం శెట్టి సూర్యచంద్ర, మానేపల్లి బంగార్రాజు, కొత్త శ్రీరామకృష్ణ, దారా శ్రీనివాస్, చిత్రపు బాబు, బొండాడ జగన్, వి నాగసత్య, బి వీరసత్య, పొట్టి రాజేష్, రామానుజ, కాకి ఆనంద్, బోండా అయ్యప్ప, బొండాడ రాజేష్ అధిక సంఖ్యలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ పి.ప్రశాంతి

### నగరాన్ని టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యం: కమిషనర్ కేతన్ గార్గ్

### రానున్న రోజుల్లో రూ.220 కోట్ల తో పలు అభివృద్ధి పనులు

### రాజమహేంద్రవరం చరిత్రలో రిఫర్ ఫ్రంట్ అభివృద్ధి ఓ మైలురాయి: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్













**తూర్పుగోదావరి జిల్లా**
**రాజమహేంద్రవరం, తేది:07.05.2025:** పుష్కర పనుల్లో భాగంగా రాజమహేంద్రవరం నగరాన్ని అత్యంత సుందరమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. రూ. 8 కోట్ల నిధులతో రివర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నగర కమిషర్ కేతన్ గర్గ్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. తొలుత శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్యాలరీలో నమూనా ఫోటోలను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ.. గోదావరి నదీ తీరంలో ఉన్న రాజమహేంద్రవరం నగరాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ప్రస్తుత నగర జనాభా 5 లక్షలు కాగా.. పుష్కర సమయంలో రోజూ 10 లక్షల మంది ఈ ప్రాంతానికి వస్తారనే అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. గత పుష్కరాల సమయంలో కేవలం పుష్కర ఘాట్లను మాత్రమే అభివృద్ధి చేసుకున్నామని.. కానీ ఈ పుష్కరాలు పూర్తి భిన్నంగా ఉండబోతున్నాయన్నారు. వచ్చే భక్తులకు పూర్తిస్థాయి సౌకర్యాల కల్పించడంతో పాటు నగర సౌందర్యాన్ని కూడా చూపబోతున్నట్లు కలెక్టర్ చెప్పారు. రాజమహేంద్రవరం అభివృద్ధిపై అధికార యంత్రాంగంతో పాటు ఇటు ప్రజాప్రతినిధులు కూడా నిత్యం దృష్టి సారిస్తున్నారని.. కనుక 2027 పుష్కరాల నాటికి నగరం మరింత అందంగా, ప్రజలకు సౌకర్యవంతంగా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అలాగే అఖండ గోదావరి ప్రాజెక్టు కింద కేంద్ర పర్యాటక శాఖ ద్వారా రూ. 100 కోట్ల నిధులు మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులలో రూ. 97 కోట్లు ఒక్క రాజమండ్రి నగరానికే కేటాయించగా.. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు. అలాగే రానున్న 6 నెలల కాలంలో నగరంలో 22 పార్కులను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఓవైపు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నప్పటికీ.. వాటిని పరిరక్షించవలసిన బాధ్యత నగర పౌరులదేనని కలెక్టర్ అన్నారు. రోడ్లు, పార్కులు నిరంతరం పరిశుభ్రంగా ఉంచడంలో పౌరుల బాధ్యత కీలకమన్నారు. ప్రజలు తమ సహాయ సహకారాలు అందిస్తే 2027 పుష్కరాల నాటికి రాజమహేంద్రవరాన్ని ఇండోర్ నగరానికి మించి సుందర నగరంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ సోమువీర్రాజు మాట్లాడుతూ..లి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచడానికి పుష్కరాలేవి ఓ మంచి వేదిక అని చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు సమీకరించి.. కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా అడుగులు వేద్దామన్నారు. గతంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై అనేక మంది ప్రముఖుల విగ్రహాలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఆ విగ్రహాలను నేడు ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో రోజూ తిలకిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా గోదావరి బండ్ పై ఉన్న విగ్రహాలను కనెక్టింగ్ బ్రిడ్జి ద్వారా పరిరక్షిస్తూ.. ఈ ప్రాంతాన్ని సుందరప్రాంతంగా తీర్చిదిద్దుతుండటం సంతోషదాయకమన్నారు.

రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాజమహేంద్రవరంలో నగర ప్రజలు పెనుమార్పులు చూడబోతున్నారని తెలిపారు. అందులో తొలి అడుగుగా రూ. 8 కోట్ల రిఫర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అలాగే దిగువన వేమగిరి నుంచి బొబ్బర్లంక వరకు కూడా గోదావరి గట్టును అభివృద్ధి పరచడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

నగర కమిషనర్ కేతన్ గర్గ్ మాట్లాడుతూ.. రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్ గా మార్చడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గడిచిన 10 నెలల కాలంలో నగరంలో రూ. 220 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. వీటిలో రూ. 128 కోట్లు పుష్కర పనులు కాగా పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 2025 ఏడాదిలోనే రూ. 29 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. రూ. 8 కోట్ల నిధులతో చేపట్టిన రిఫర్ ఫ్రంట్ డెవలప్మెంట్ పనులు కూడా రానున్న 6 నెలల కాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటితో పాటు చిట్ట చివరి కాలనీ వరకు విద్యుత్ వెలుగులు ప్రసరించేలా రూ. కోటి నిధులతో స్ట్రీట్ లైట్లను అన్ని ప్రాంతాలలో అమరుస్తున్నట్లు తెలిపారు. అలాగే పార్కులు, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ ల అభివృద్ధి పనులు వివిధ దశలలో ఉన్నట్లు కమిషనర్ వెల్లడించారు. తొలిదశలో 3 జంక్షన్ లలో పనులు జరుగుతుండగా.. రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో అన్ని జంక్షన్లను అభివృద్ధిపరుస్తామన్నారు. 2027 పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నట్లు వివరించారు. మరోవైపు ట్యాక్స్ కలెక్షన్ లో రాజమండ్రి నగరం ఏపీలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని.. కనుక ప్రజల సహాయసహకారాలతోనే ఇంతటి అభివృద్ధి సాధ్యపడిందని కేతన్ గర్గ్ తెలియజేశారు.

సభాదక్ష్యులు స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ..లి కల్చరర్ క్యాపిటల్ గా ఉన్న రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధి అనేది నగర ప్రజల 15 ఏళ్ల కల అని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పురంధేశ్వరి గారితో కలసి ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చుకుంటూ నేడు రూ. 8 కోట్ల రిఫర్ ఫ్రంట్ అప్పర్ ప్రామినేడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రూ. 14 కోట్ల నిధులతో లోయర్ ప్రామినేడ్ పనులను కూడా త్వరలోనే ప్రారంభించుకుంటామని చెప్పారు. ప్రస్తుతం పీవీ నరసింహరావు పార్కు, గౌతమీ నందనం పార్కులలో సుమారు 13 ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని.. వాటికి మరింత శోభ తీసుకువచ్చేలా పనులు చేపడతామన్నారు. అంతేగానీ విగ్రహాలు తొలగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. టెంపుల్ సర్క్యూట్ లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రాలను అనుసంధానించే కార్యక్రమాన్ని ఇటీవల మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారి చొరవతో ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ఖేలో ఇండియా కార్యక్రమం ద్వారా ఈ ప్రాంతాన్ని స్పోర్ట్స్ హబ్ గా మార్చేందుకు కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. అభివృద్ధి అనేది ఎప్పుడు ఒక ప్రాంతానికి పరిమితం కాకూడదని.. వికేంద్రీకరణ జరగాలని ఎమ్మెల్యే అన్నారు. గతంలో చిన్నపాటి వర్షానికి కూడా వీరభద్ర నగర్ సహా పలు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యేవని.. కానీ ఈ ప్రభుత్వంలో చేపట్టిన కల్వర్టు పనులతో ఎక్కడా నీరు నిలిచే పరస్థితి లేదన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా పక్కా ప్రణాళికతో పనులు చేపడుతున్నామన్నారు. అలాగే నగరంలో నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవలసిందిగా సూచించారు.

రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజమహేంద్రవరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో జిల్లా కలెక్టర్, నగర కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే చూపుతున్న చొరవ మరువలేనిదన్నారు. వీరి త్రయంలో 2027 పుష్కరాలు అద్భుతంగా జరుగుతాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. గోదావరి నదీ తీరంలో కూర్చొని స్వచ్ఛమైన గాలిని పీల్చాలనేది నగర ప్రజల కోరిక అని.. దానిని సాకారం చేస్తున్న జిల్లా కలెక్టర్, నగర కమిషనర్ కు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. లి ఓవైపు గోదావరి నది., మరోవైపు కొండప్రాంతాలు, కోనసీమ అందాలు ఈ ప్రాంత టూరిజంకు ఎంతో దోహదపడే అంశాలన్నారు. కనుక రాజమహేంద్రవరం అభివృద్ధిలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ప్రజా ప్రతినిధులు చల్లా శంకర్ రావు, గన్ని కృష్ణ, అధికారులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

# ఎం ఎల్ హెచ్ పి లు చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలి..

### ఏలేశ్వరం అర్బన్ మరియు రూరల్ ఏఎన్ఎం లు

ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 7:- గత 20 రోజులుగా సమ్మె చేపట్టిన ఎం ఎల్ హెచ్ పి లు చేస్తున్న అసత్య ఆరోపణ లను మానుకోవాలని ఏలేశ్వరం అర్బన్ మరియు రూరల్ ఏఎన్ఎంలు హెచ్చరించారు. రాత్రి అనకా పగలనక ప్రతినిత్యం ప్రజా ఆరోగ్య కోసం పాటుపడుతున్న ఏఎన్ఎం ల పనితీరుపై ఎం ఎల్ హెచ్ పి లు చేస్తున్న ఆరోపణలు నిరాధారమన్నారు. వారికి ప్రభుత్వం కొన్ని బాధ్యతలు అప్పజెప్పారని వాటిని సక్రమంగా నిర్వహించలేక తమపై ఆరోపణ చేస్తున్నారన్నారు. ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు పని గంటలతో సంబంధం లేకుండా, వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని కించపరుస్తూ మాట్లాడే అర్హత వారికి లేదని ఎద్దేవా చేశారు.ఈ మేరకు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సిహెచ్ఓ పి మాణిక్య కుమారి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో ఏలేశ్వరం అర్బన్ మరియు రూరల్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.





## దేవాలయ భూముల రికార్డ్స్ పరిశీలన

**తాళ్లపూడి, వజ్ర భారతి :** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ భూముల సమస్య పరిష్కారం కొరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నాగేశ్వరరావు తన సిబ్బంది తో బుధవారం ప్రక్కిలంక విచ్చేసారు. ఈ సందర్బంగా రికార్డులు పరిశీలించి, యాదవోలు గ్రామం లో గల ఆలయ భూములను పరిశీలించేందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ నేపధ్యం లోనే ప్రక్కిలంక, అన్నదేవరపేట, వేగేశ్వరపురం, గ్రామాల్లో గల శివాలయాల అర్చకుల సమస్యలు విని వాటి పరిష్కారానికి సూచనలు చేశారు. ఈయన వెంట ఇన్స్పెక్టర్ నరసింహ, ఈ. ఓ శివ వున్నారు.

## మరోసారి ఐటీడీఏ పాలకవర్గ సమావేశం వాయిదా!

**రాజవొమ్మంగి, వజ్ర భారతి, మే 07 . కేవిడి ప్రభాస్:** రంపచోడవరం లో ఇప్పటికే అనేకసార్లు వాయిదా పడుతూ వచ్చిన రంపచోడవరం ఐటీడీఏ పాలకవర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. మే 13వ తేదీన జరగాల్సిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశాన్ని అధికారులు మరోసారి వాయిదా వేశారు. 2019 డిసెంబర్ మాసంలో జరిగిన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం గత ఐదు సంవత్సరాలు తర్వాత మరలా మే 13వ తేదీన నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే సమావేశాన్ని మరలా వాయిదా వేసినట్టు ఐటిడిఏ అధికారులు బుధవారం ప్రకటించారు. ఇప్పటికే ఐదు ఆరుసార్లు ఐటిడిఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి తేదీలు నిర్ణయించి, కారణాంతరాల వల్ల వాయిదా వేసుకుంటూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ చైర్మన్ నుండి వచ్చిన సూచనల మేరకు మరోసారి ఐటిడిఏ పాలకవర్గ సమావేశం వాయిదా పడింది. వచ్చే నెల జూన్ మూడో తేదీన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారని సమాచారం. అయితే 13వ తేదీన ఐటీడీఏ పాలకవర్గ సమావేశం ఎందుకు వాయిదా వేశారో కారణం ఐటీడీఏ అధికారులు తెలియజేయలేదు.



## మానవతా ఆర్థిక సాయం



**తాళ్లపూడి, వజ్ర భారతి :** ఇంటిపై పిడుగు పడి 70 శాతం శరీరం కాలిపోయి రాజమండ్రిలోని ఓ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్న అన్నదేవరపేట బీసీ కాలనీ మహిళ బొర్రా వీరలక్ష్మికి మానవత సేవా సంస్థ తరపున 6 వేలు, సంస్థ సభ్యులు చెరకు ఆంజనేయులు 500, గంధం మునేశ్వరరావు 500 కలిపి మొత్తంగా 7 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. కష్టాలు, కన్నీళ్లు ఉన్నచోట మానవత ఉంటుందని అన్నారు. ఫౌండర్ రామచంద్రారెడ్డి వారి ఆశయాల మేరకు విద్య, వైద్యం విషయంలో సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతరావు, చెరకు ఆంజనేయులు, ఇంజరపు వెంకటకృష్ణ సత్యనారాయణ, గంధం మునేశ్వరరావు, వెలుగుబంటి శ్రీనివాసరావు, అడదాడి వెంకటేష్, గోళ్ల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్ట్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి..



పోలవరం మే 7 ( వజ్రభారతి): కల్వర్ట్ నిర్మించాలని దశబ్దాల కల నెరవేరనుంది. పోలవరం లోని కమ్మరగూడెం నుండి ఏటుగట్టు ఎక్కి, దిగువున ఉన్న బాబుజి కాలనీకి నిత్యం వందలాదిమంది ప్రజలు నడిచి మరియు ద్విచక్ర వాహనంపై వెళ్తుంటారు. వర్షాకాలంలో కల్వర్టు లేక బురదలో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఏళ్ల తరబడి కల్వర్టు నిర్మించాలని అధికారులకు కమ్మరగూడెం పేట వాసులు విన్నతులు ఇస్తూనే ఉన్నారు. బుధవారం పోలవరం మండల అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కె.వి గంగరాజుతో కలవర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కల్వర్టు నిర్మాణం నెల రోజులలో పూర్తి చేస్తామని అన్నారు.దీనితో కమ్మరగూడెం వాసుల కల్వర్టు నిర్మాణ సమస్య తీరనుంది.ఈ కార్యక్రమంలో డాక్టర్. బీరా విజయ్ బాబు,బచ్చుల వెంకటరమణ, కాశే రామ్మోహన్రావు,పిల్లి నాగరాజు,కుంజం రాంబాబు,వారా శేఖర్,వారా వీర్రాజు, అర్జున్, వారా సుభద్ర,, కుంజం నాగ బాబు, పోతుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూడలేక వైసీపీ ఆ వాస్తవాలను ప్రచురణ

**వైసీపీ శ్రేణులకు తెలుగు తమ్ముళ్లు పత్రికా ముఖంగా దీటుగా సమాధానం**

ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 7: నిన్న ప్రముఖ దిన పత్రికలో వచ్చిన వార్తను ఖండిస్తూ ఏలేశ్వరం లో టిడిపి కౌన్సిలర్ సభ్యులు, టిడిపి శ్రేణులతో కలిసి ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో 6, 18 వ వార్డు కౌన్సిలర్లు కోణాల వెంకట రమణ, ఎండగుడి నాగబాబు, మాట్లాడుతూ అవాస్తవాలు ప్రచురించే ముందర నిజ నిజాలు తెలుసుకుని వార్తలు ప్రచురించాలని వారు మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణాల పేరుతో లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నామనేది అసత్యమని దీనిపై ఏ దేవునిపై ప్రమాణం చేయమన్న చేసేందుకు వెనకాడబోమని వారన్నారు. అలాగే గత ఐదు సంవత్సరాల ప్రభుత్వ కాలంలో మీరు చేసిన అవినీతిపై ప్రతి ఒక్కటి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికీ ఎవరి కీ ఉపయోగపడని స్థలాలను అధిక ధరలకు కొని వాటిని జగనన్న ఇళ్ల స్థలాలకు ఇచ్చారని కానీ పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలే ఉన్నాయి గాని వాటికి సంబంధించిన ఇళ్ల స్థలాలు ఎక్కడ ఉన్నాయో ఇప్పటికీ తెలియడం లేదని అన్నారు. మెప్మా లో జరిగిన అవినీతి మాకు తెలియనిదా అని వారు ఆరోపించారు. తెలుగుదేశం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి చౌకబారు వార్తా కథనాలను ప్రచూరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అవినీతికి పాల్పడిన మీరే సొంత పత్రికలలో విమర్శలకు డబ్బాలు కొట్టుకోవడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోణాల వెంకటరమణ, రాయుడు చిన్న కర్రోత్ గాంధీ కిలారి రామచంద్ర, శశి స్వామి, బత్తుల రాజబాబు, సిడగం బాలు, గెద్ద అప్పన్న, గంగరాజు, ఎర్ర బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## జగ్గంపేటలో ఏపీ ఆర్టీసీ స్టేజ్ ఉండాలని కోరుచున్నా ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ ఎస్ వి ప్రసాద్



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 7:- జగ్గంపేట ఆంధ్రప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ సాంబేరపు వరప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం నుండి విజయవాడ వరకు వెళు న్న ఏపీ ఆర్టీసీ బస్సులు విజయవాడ నుండి విశాఖపట్నం వస్తున్న ఏపీ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న జగ్గంపేట ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర పడుతున్నాయి జగ్గంపేటలో గతంలో ఏపీ ఆర్టీసీ స్టేజ్ ఉండేది అది ఇప్పుడు ఎర్రవరం మార్చడం వల్ల జగ్గంపేట ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విశాఖపట్నం నుండి జగ్గంపేట రావడం కోసం విశాఖపట్నం నుండి విజయవాడ వెళ్లే బస్సులో ఎక్కే జగ్గంపేట ప్రజలు టికెట్ తియ్యగా జగ్గంపేటకు స్టేజ్ లేనందువలన జగ్గంపేటకు టికెట్ రాకపోగా కండక్టర్లు తెలిపిన విషయం మేరకు జగ్గంపేటలో స్టేజ్ లేనందువలన టికెట్ తీసుకుంటే ఎర్రవరం వరకు లేదా రాజమండ్రి వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు ఈ మేరకు సాంబేరపు వరప్రసాద్ మాట్లాడుతూ జగ్గంపేటలో అనేకమంది ప్రజలు అనేక పనులకు అనేక అవసరాలకు తరచూ విజయవాడ వైపు విశాఖపట్నం వైపు వెళ్తున్నారు వారు జగ్గంపేటలో స్టేజ్ లేనందువలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారక తిరుమల రావు ఈ విషయం మీద అవగాహన చేసి జగ్గంపేటలో స్టేజ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నామని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ సాంబేరపు వరప్రసాద్ తెలిపారు.

## కిశోర వికాసం2.0 వేసవి శిబిరంలో కిషోర్ బాలికలకు అవగాహన..

**అంగన్వాడి సూపర్వైజర్ మాధవి**

**పోలవరం మే 7 ( వజ్రభారతి):** మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆదేశాలతో అంగన్వాడీ సూపర్వైజర్ మాధవి అధ్యక్షతన పోలవరం మండలం ఎల్ ఎన్ డి పేట అంగన్వాడి సెంటర్లో కిశోర వికాసం వేసవి శిబిరం కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్ లు శిగిలి సీత, గంగ తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి మాట్లాడుతూ కిశోర వికాసం2.0 వేసవి శిబిరం కార్యక్రమంలో భాగంగా యుక్త వయసు బాలికలను ఒక చోటకు చేర్చి వారికి ఆరు రకాల అంశాల పైయుక్త వయసు బాలికలు తీసుకోవలసిన పలు రకాల జాగ్రత్తలపై ఈ శిబిరాల ద్వారా అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి టీచర్ లు శిగిలి సీత, గంగ, సిబ్బంది, ఆశ వర్కర్లు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు..

- 125 లీటర్ల నాటు సారా సీజ్.. మోటార్ వెహికల్స్ స్వాధీనం..
- వ్యక్తిపై కేసు నమోదు.. పరారీలో మరో ఇద్దరు వ్యక్తులు..
- ముడి సరుకులు అమ్మిన వ్యక్తి పైన కేసు నమోదు..
- నాటు సారా తయారీ రవాణా అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..
- ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్ కుమార్ సింగ్..



పోలవరం మే 7 (వజ్రభారతి): అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ మరియు పోలవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ , సిబ్బంది, మధ్య వత్తులతో కలిసి పోలవరం మండలం జిల్లెల గూడెం గ్రామ పరిధిలో బుధవారం తెల్లవారుజామున నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు జరిపారు.ఎల్ ఎన్ డిపేట గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు నాటు సారాయి కాస్తుండగా దాడులు జరపగా ఆ ప్రదేశం నుంచి సంసాని మురళీకృష్ణ , కట్టవ శివ కిషోర్ లు ఆ ప్రదేశం నుంచి పారిపోయారని సంసాని శివ సుబ్రహ్మణ్యం పట్టుబడగా అతని నుంచి 125 లీటర్ల నాటు సారాయిని ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని నాటు సారాయి తయారీకి ఉపయోగించే 200 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసినట్లు పోలవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. నాటు సారా తయారు చేయడానికి ఉపయోగించే ముడి బెల్లమును ఎల్ ఎన్ డి పేట గ్రామానికి చెందిన బొమ్మ లక్ష్మీనారాయణ అను వ్యక్తి సారా తయారు చేసే వారికి అమ్మడంతో అతనిపైన కూడా కేసు నమోదు ఏం జరిగిందని ఎక్స్పైంజ్ అధికారులు తెలిపారు. ఈ దాడులలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్ కుమార్ సింగ్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి ఎస్ డి భోగేశ్వర రావు లతోపాటు పోలవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె వీరబ్రహ్మం, సిబ్బంది పాల్గొన్నారు. ఎల్ ఎన్ డి పేట గ్రామ పరిసర ప్రాంతాలలో నాటు సారాయి తయారు చేసే కార్యకలాపాలు జరుగుతున్నాయని సమాచారం ఉందని తరచూ దాడులు జరిపి కేసులు నమోదు చేయడం జరుగుతుందని పదేపదే ఈ నేరాలలో పాల్పడే వారికి పీడీ చట్టం ప్రయోగించడం జరుగుతుందని అజయ్ అజయ్ కుమార్ సింగ్ హెచ్చరించారు. ఎల్ ఎన్ డి పేట గ్రామంలో ఎల్లా వెంకటేశులు , పేరు బోయిన వెంకటేష్ అనే వ్యక్తులు కూడా పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు.

# పకడ్బందీగా ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు...



భీమవరం , వజ్రభారతి,మే 07, పశ్చిమగోదావరి జిల్లా , ప్రతినిధి : ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీ, పేపర్ లీకేజ్ వంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు పరీక్షల సమయంలో తిరిగే చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు తెరవకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు శ్రద్ధ వహించాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఈనెల 12 నుండి 20 వరకు ఉ.9.00 గంటల నుండి మ.12.00 గంటల వరకు, మ.2.30 గంటల నుండి సా.5.30 గంటల వరకు జరుగుతాయన్నారు. 40 కేంద్రాలలో 18, 265 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల నెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు 26 కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 5,613 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. లిఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ ఈ నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ ఎగ్జామ్స్ జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎస్.ఎస్.సి పరీక్షలకు 405 మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 908 మంది హాజరవుతారన్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించి ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే వారికి 4 సెంటర్లు, ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న వారికి 4 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పి భీమారావు, డిఐఈఓ ఏ.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సత్యనారా యణ, డిపిఓ అరుణ శ్రీ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఎం.వి.ఆర్ దేవరాజు, కెవి రామారావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్ వలి కుటుంబ సభ్యులను పరామర్శించిన కామిశెట్టి సత్యనారాయణ



నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, మే 7: నిడదవోలు పట్టణంలో ఇటీవల హత్యకు గురైన వంట మాస్టర్ వలి కుటుంబ సభ్యులను పరామర్శించిన నిడదవోలు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్ కామిశెట్టి సత్యనారాయణ. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విషయాన్ని మాజీ శాసనసభ్యులు శ్రీనివాస నాయుడు దృష్టికి తీసుకువెళ్లి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడించిన సత్తిబాబు. కేసు వివరాలు అడిగి పోలీస్ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి తగు న్యాయం చేసేందుకు కృషి చేస్తాను అని తెలియజేసిన శ్రీనివాస నాయుడు. కుటుంబానికి ఏ విధమైన ఇబ్బంది వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మాజీ శాసనసభ్యులు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ వజీరుద్దీన్, దాకే అనిల్ కుమార్, ఆకుల ముకుందరావు, షేక్ చాన్ బాషా, భీమవరపు నాగేంద్ర, సాయి జాకీర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అధిక వర్ష హెచ్చరికల పరిస్థితుల దృష్ట్యా క్షేత్ర స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ సూచనలు



రాజమహేంద్రవరం, వజ్ర భారతి ప్రతినిధి, మే 7 : రానున్న ఏడు రోజులు ఉరుములు మెరుపులు తో అధిక వర్షాల పరిస్థితులు హెచ్చరికల నేపథ్యంలో క్షేత్ర స్థాయి అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం అని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి క్షేత్ర స్థాయి అధికారులకు అధిక వర్షా హెచ్చరికల పరిస్థితుల దృష్ట్యా తగిన సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో రానున్న వారం రోజులు ఉరుములు మెరుపులు తో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, చెట్లు, రహదారుల పై ప్రజలు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి పశు, మానవ ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.



## పుష్పాలంకరణ వేడుకల్లో చిరంజీవులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస నాయుడు

**నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, మే 7:** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్త ప్రత్తిపాటి వెంకటేశ్వరరావు కుమార్తెల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించిన నిడదవోలు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు జి శ్రీనివాస నాయుడు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు అయినిడి పల్లారావు మాజీ ఏఎంసీ చైర్మన్ పోలయ్య కానుబోయిన శేషు తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి అనంతపురం జిల్లా 10వ తరగతి పరీక్షల్లో టాపర్ కు రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా సన్మానం



ఓడి చెరువు, వజ్ర భారతి మే 08:- అనంతపురం,శ్రీ సత్యసాయి జిల్లాల్లో 10వ తరగతి పరీక్షల్లో, ఉత్తమ ప్రతిభ కనపరచిన అజిత్ కుమార్,ఓడి చెరువు మండలంలో సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో,చదువుకుంటూ 2024- 25 విద్య సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 570 మార్కులు సాధించి,ఉమ్మడి జిల్లా టాపర్ గా నిలిచిన విద్యార్థి పి.అజిత్ కుమార్ కు, విజయవాడలో జరిగిన కార్యక్రమంలో,సాంఘిక సంక్షేమశాఖ మంత్రి బాలవీరాంజనేయులు,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిల చేతుల మీదుగా, బహుమతిని అందకొని సన్మానం పొందినట్లు, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వార్డెన్ రవీంద్ర రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లోనీ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గుర్తించి,రాష్ట్ర ప్రభుత్వం సత్కరించడం వలన విద్యార్థులను ప్రోత్సహించినట్లు అవుతుందని,వాటి వల్ల విద్యార్థులు మరింత చదువులో ముందుకెళ్తారని,ఆశా భావం వ్యక్తం చేశారు.

## జిల్లాలో సముద్రపు నాచు ( ఎస్ ఈ ఏ డబ్ల్యూ ఈ ఈ డి)

# సాగు పైలట్ ప్రాజెక్టుకు రంగం సిద్ధం

### జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అనువైన ప్రాంతాల పరిశీలన..

**సముద్రపు నాచు సాగులో నిపుణులు, సీఎస్ఐఆర్, సి ఎస్ ఎం సి ఆర్ ఐ, మండపం, తమిళనాడు శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యటనలు..**

**రెండు రోజులపాటు జిల్లా అంతా పర్యటించి కలెక్టర్కు నివేదిక సమర్పించనున్న నిపుణుల బృందం .**

**సముద్ర తీరప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పించే దిశగా చర్యలు.**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 7, అమలాపురం జిల్లాలోని తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సముద్రపు నాచు సాగును (సి వీడ్ ఫామింగ్) పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సీఎస్ఐఆర్, సి ఎస్ ఎం సి ఆర్ ఐ లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు.ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కృత్రిమంగా ఉప్పునీటి చెరువులను



ఏర్పాటు చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు. సమావేశం అనంతరం, కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర,ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానం, వాసాల తిప్ప,మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ – దీని ద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపదచే పదార్థంగా ఉపయోగిస్తారు. గ్రాసిలేరియా ఎద్యులిస్ – దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ మరియు ఔషధాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తారు.అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వృద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వృద్ధి ఉద్దీపకాలు (బయో స్టిములెంట్) గా కూడా ఉపయోగిస్తారు.

**ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలు**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు కార్బన్ శోషణ(కార్బన్ అబ్సెర్షన్ ) చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు.

**లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పు**

అనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డి ఆర్ డి ఏ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను గుర్తించి వారికి సముద్రపు నాచు సాగులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు గ్రీన్ క్లైమేట్ ఫండ్ మరియు నాబార్డ్ నిధులు సమకూర్చనున్నాయన్నారు. ఈ రెండు సంస్థలు పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకత**

సమృద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. మెరైన్ రీసెర్చ్ సంస్థలు, ఫిషరీస్ విశ్వవిద్యాలయాల తో కలిసి శాస్త్రీయ మార్గదర్శకాలను పాటిస్తూ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ బ్లూ ఎకానమీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సుస్థిరమైన గ్రామీణ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా రూపుదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు.

అమలాపురం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో సీఎస్ఐఆర్ మండపం శాస్త్రవేత్త డాక్టర్ ఎల్ సతీష్, అమలాపురం ఆర్డీవో కే మాధవి, జిల్లా ఫిషరీస్ అధికారి పీవీ శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పి డి నాగేశ్వరరావు, కాకినాడ మత్స్యశాఖ ట్రైనింగ్ కేంద్రం ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఎంవి ప్రసాద్ రావు, నాబార్డ్ జిల్లా మేనేజర్ స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రతినిధి శ్రీహర్ష, శాస్త్రవేత్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కర్నూలు జిల్లాకు మాజీ సీఎం దామోదర సంజీవయ్య పేరు పెట్టాలి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విజ్ఞప్తి

## తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లు ప్రసాద్

**హైదరాబాద్ మే 7 (వజ్రభారతి తెలుగు దినపత్రిక ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి పేదల పెన్నిధి అయినటువంటి స్వర్గీయ దామోదర సంజీవయ్యకు గౌరవం అందించి ఆయన పేరును కర్నూలు జిల్లా కు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తెలంగాణ మాలదాసరి కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లా పేరు దామోదర సంజీవయ్య కర్నూలు జిల్లా పేరు మార్చుటకు గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి విజ్ఞప్తి చేసినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ఒకవేళ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పకుండా జిల్లా పేరు ఆయన పేరుగా మార్చే విధంగా చేస్తామని ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా నాడు తెలుగు రాష్ట్రాల తెలుగు వెలుగుగా అనేక సేవలందించి ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ పెన్షన్లు రిజర్వేషన్ల విధానం వృద్ధులకు పెన్షన్లు మంజూరు ప్రాజెక్టులు నిర్వహణ రైతులకు భూ పంపిణీ నిరుపేదలకు భూ పంపిణీ అనేక కార్యక్రమాలు చేపట్టి పేదల ముఖ్యమంత్రిగా పేరుందారని మల్లు ప్రసాద్ అన్నారు. ఆయన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహించి గౌరవం అందించే విధంగా కృషి చేయాలని



తెలిపారు. అదేవిధంగా రాజకీయ రంగంలో సాహిత్య రంగంలో ఆయన ఎంతో కళా పోషకులుగా ఆకట్టుకున్నారని తెలిపారు.సంజీవయ్యలో చాలా మందికి తెలియని కోణం సాహిత్యం, సంగీతం. తన జన్మవృత్తాంతంపై స్వయంగా సీస పద్యం రాసుకున్నారాయన.కనకాంతులీను కర్నూలు సీమలో'%%' అంటూ సాగుతుందా పద్యం. తాను పూజలో పాడుకునేందుకు వినాయకుడు, సరస్వతీ దేవిలపై హంసధ్వని రాగంలో స్తోత్రం రాసుకుని, ట్యూన్ చేసుకున్నారు. భీష్మ జననం అనే హరికథ రాశారు.ఆయన రాసిన మరికొన్ని సాహిత్య గ్రంథాలు అందుబాటులో లేవు. సీఎంగా మొదటిసారి 'అఖిల భారత తెలుగు రచయితల సంగీతి' నిర్వహించారు.జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరధ్వాజ సంజీవయ్య మిత్రులు. ఒక ప్రాచీన కావ్యంపై చర్చ మా ఇద్దరినీ మిత్రులుగా చేసిందని ఒక సందర్భంలో చెప్పారు భరధ్వాజ. 'సంజీవయ్యకు మొక్కెద' అంటూ ఆయనపై కవిత్వం రాశారు దాశరథి.అదేవిధంగా దాసులు కులంలో పుట్టి నందుకు గర్వించదగ్గ విషయమని అన్నారు.మాల దాసరి కులస్తులు స్వతహాగా వాద్యకారులు. పాటలు పాడతారు. అలా అనువంశికంగా వచ్చిన విద్య ఆయనకు రాజకీయంగా బాగా ఉపయోగపడింది. బహిరంగ సభల్లో భారత, భాగవత పద్యాలు పాడుతూ, ఛలోక్తులు విసురుతూ, పౌరాణిక, ఇతిహాస వృత్తాంతాలు చెబుతూ జనాన్ని తన వైపుకు తిప్పుకునేవారు. అందుకే ఆయన బహిరంగ సభలపై ప్రత్యేక ఆసక్తి ఉండేది. జనాన్ని కట్టిపడేసేవారు" అన్నారు. కర్నూలు జిల్లాకు ఆయన పేరు పెట్టాలని కోరుతూ తెలంగాణ మాల దాసరి కులం సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ మద్దెల కిష్టయ్య గౌరవ అధ్యక్షులు టమట రఘుపతి మధిర రాములు జనరల్ సెక్రటరీ అయ్యోరి శ్రీనివాసరావు కోశాధికారి మద్దెల తిరపతయ్య ఉపాధ్యక్షులు సిద్ధి వెంకటేశ్వర్లు మార్కపుడి శ్రీనివాసరావు తుమ్మ కొమ్మ కొండయ్య కార్యవర్గ ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్ చలం దాసరి నాగరాజు శ్రీనివాస్ బత్రా రఘునందన్ మహిళా కోఆర్డినేటర్ అచ్చమాంబ విజ్ఞప్తి చేశారు.

## అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు..

**గిరిజనుల సంక్షేమమే ధ్యేయంగా బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన అల్లూరి సీతారామరాజు..**

**సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన యోధుడు అల్లూరి సీతారామరాజు...**

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్...**

**బాపట్ల జిల్లా ( వజ్రభారతి)మే 7:** విప్లవ జ్యోతి, మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ కొనియాడారు. బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. విశాఖ జిల్లా పాండ్రంగి లో 1897 జులై 4 న అల్లూరి సీతారామరాజు జన్మించారని వారి స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు ప్రాంతం. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధ్యమని నమ్మి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాయోధులు అల్లూరు సీతారామరాజు అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షనురగిలించడంలో అల్లూరి సీతారామరాజు ప్రముఖ పాత్ర పోషించారు. స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరి పోరాటపటిమ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. భరతమాతను దాస్య శృంఖలాల నుంచి విముక్తి చేసేందుకు ఉద్యమ బాట పట్టి, బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించారని గుర్తుచేశారు. భారతదేశంలో గిరిజనుల అణచివేతను వ్యతిరేకించిన అల్లూరి, విప్లవ జ్వాలను తగిలించి, బ్రిటిష్ వారు చేస్తున్న దోపిడీపై గిరిజన ప్రజలలోచైతన్యం కలిగించడంలో ప్రత్యేక కృషి చేశారని మహా పోరాటయోధుడని కొనియాడారు. కావున అల్లూరి సీతారామరాజు ఆదర్శాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, జనసేన నాయకులు పసుపులేటి మహేష్, విష్ణు మొలకల చంద్రమోహన్, తిరుమలశెట్టి సాగర్, చిలకల



సురేంద్ర, దాసరి వినోద్, కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, సాయిన రాంబాబు, దండుప్రోలు కిషోర్, తదితరులు పాల్గొన్నారు...



## స్వయంగా హెల్మెట్ ధరించి వాహనం నడుపుతూ, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన ర్యాలీ

**భీమవరం, వజ్రభారతి, మే 07, పశ్చిమగోదావరి జిల్లా , ప్రతినిధి :** జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశానుసారం భీమవరం డీఎస్పీ ఆర్.జయ సూర్య ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.స్వయంగా హెల్మెట్ ధరించి వాహనం నడుపుతూ, హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన భీమవరం డీఎస్పీ ఆర్.జయ సూర్య ఇతర పోలీసు అధికారుకు సూచించారు.రహదారి భద్రతా నియమాలు, హెల్మెట్ వినియోగం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం భీమవరంలోని ఉండి రోడ్డు లోని రాధా కృష్ణ వెస్పా షోరూమ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ" నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఆర్.జయ సూర్య మాట్లాడుతూ వాహన చోదకులు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు .ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వలన ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడట జరుగుతుందని, పోలీసు లేదా రవాణా శాఖ వారు జరిమానాలు విధిస్తున్నారు అనే భయంతో కాకుండా సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాద మరణాలలో ద్విచక్ర వాహనదారులే ఎక్కువ శాతం చనిపోతున్నారని, కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం రాధా కృష్ణ మోటార్ షోరూమ్ అధినేత మధు వర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వేసవి చలివేంద్రాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ చలివేంద్రం ద్వారా భీమవరం పట్నం నందు ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి బాటిల్స్ ద్వారా మజ్జిగ మరియు ఇతర శీతల పానీయాలను పంపిణీ చేస్తున్న నిర్వాహకులను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో భీమవరం డీఎస్పీ ఆర్.జయ సూర్య తో పాటు భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు , రూరల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస రావు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాస రావు , ఎస్సైలు రెహమాన్, వీర్రాజు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పహల్గాంలో ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య "ఆపరేషన్ సిందూర్"

**పర్యాటకుల మరణానికి కారణమైన వారిపై ప్రతీకారం తీర్చుకోవడం నిజమైన నివాళిగా భావిస్తున్నాం**

**ఉగ్రవాదం అంతం కావడమే అంతిమ లక్ష్యం కావాలి**



నిడదవోలు, వజ్ర భారతి ప్రతినిధి, మే 7: అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే "ఆపరేషన్ సిందూర్" అని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉంది. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయి. తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం.. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నాను. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నాం. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనది.. దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోము. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం. భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణం. భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలి.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలి.. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందాం అని తెలియజేశారు.



## వృద్ధుల పట్ల అలసత్వం వహిస్తే చట్టరీత్యా తగు చర్యలు తీసుకోబడతాయి

**సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం వృద్ధులను వారి సంతానం అలసత్వం వహిస్తే తిరిగి పిల్లల నుండి వృద్ధులకు సంబంధించిన స్థిరాస్తులను వృద్ధులకే సంక్రమిస్తాయి**

**న్యాయమూర్తి ఎం.హేమలత.. జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్.**

**వృద్ధులకు పండ్ల పంపిణీ చేసిన న్యాయమూర్తి**

తెలంగాణ రాష్ట్ర వజ్ర భారతి న్యూస్ మే 07 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి.నీలిమ, ఆదేశాలు మేరకు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో తారా లక్ష్మి డంగోరియా ఓల్డ్ ఏజ్ హోమ్, డంగ్గోరియా చారిటబుల్ ట్రస్ట్ ను న్యాయమూర్తి ఎం.హేమలత, పర్యవేక్షణ జరిపి వృద్ధులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది, వారి బాగోగులు వారికున్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది, అనంతరం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ఎం.హేమలత, మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ చట్టాన్ని తారా లక్ష్మి డంగ్గోరియా ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉంటున్నటువంటి వృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది, వృద్ధుల పట్ల వారి కన్న పిల్లలు అలసత్వం వహిస్తే సీనియర్ సిటిజెన్ చట్టం ప్రకారం కన్న పిల్లల పైన చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటూ వృద్ధుల ద్వారా అనగా వారి కన్నతల్లి తండ్రుల ద్వారా సంక్రమించినటువంటి స్థిరాచర ఆస్తులను తిరిగి వృద్ధులైనటువంటి వారి తల్లిదండ్రులకి తిరిగి స్థిరాచరాస్తులు సంక్రమిస్తాయి అన్నారు.అదేవిధంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పి.ఎల్.సి, కేసు బాధితులైన శ్రీశైలం ను పూర్తి వరాలను అడిగి తెలుసుకున్నారు,ఇట్టి విషయంపై జిల్లా న్యాయమూర్తి,జిల్లాన్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా వారి దృష్టికి తీసుకెళ్లి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా న్యాయబద్ధమై చర్యలు తీసుకుంటామన్నారు. వృద్ధులకు పెడుతున్న భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల పట్ల ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకులు పూర్తిస్థాయిలో వారు బాగోగులను చూసుకోవాలన్నారు. వృద్ధులకు ఏదైనా సమస్యలు తలెత్తితే మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ద్వారా తగుచర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూప రాణి, లీగల్ సర్వీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో మిస్ వరల్డ్ అందాల భామలకు ఘన స్వాగతం



**కుత్బుల్లాపూర్ వజ్ర భారతి న్యూస్, ప్రతినిధి: ఆకుల కరుణ,మే 07:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మంగళవారం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. మిస్ వరల్డ్%-%225 పోటీ కోసం వివిధ దేశాల నుంచి భారత్‌కు చేరుకుంటున్న అందగత్తెలకు ఘనంగా స్వాగతం పలికారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భరత నాట్య కళాకారిణుల నృత్య ప్రదర్శనలు, డప్పుల ధ్వనితో విమానాశ్రయం కళాత్మక వేదికలా మారింది. సందడి, శోభాయమానతతో ప్రయాణికులు, సందర్శకులు ఆహ్లాదభరితులయ్యారు.ఫ్రాన్స్‌కు చెందిన అగాతే లావు, నెదర్లాండ్స్‌కు చెందిన జేన్ షానీ నోయిస్టర్, మెక్సికోకు చెందిన మెరిలీ లీల్, కిర్గిజిస్థాన్‌కు చెందిన ఐజాన్ షెరాన్సెలా, గ్వాటెమాలాకు చెందిన జేమీ యులియానా శంషాబాద్ నగరానికి వచ్చిన వారిలో ముందు వరుసలో నిలిచారు.అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సాంస్కృతిక విలువలు చాటి చెప్పే విధంగా ఈ స్వాగత కార్యక్రమం చక్కగా నిర్వహించబడింది. ఇలాంటి సంబరాలు మిస్ వరల్డ్ పోటీకి మరింత శోభను చేకూర్చుతున్నాయి.

## జయహో భారత్

**ఒక దేశభక్తి గర్జన**

**భారత జవాన్లపై జరిగిన అమానుష దాడులకు ప్రతికగాఆపరేషన్ సింధూర్**

**ఉగ్రవాద శిబిరాలు మట్టిలో కలిసిపోయాయి**

**కుత్బుల్లాపూర్ వజ్రభారతి న్యూస్, ప్రతినిధి :ఆకుల కరుణ, మే 07.:** రక్తాన్ని కన్నీటి రూపంలో కొలిచిన రోజులే కావచ్చు... కానీ ఈ రోజు భారత ప్రజల మనసుల్లో మౌనం కాదు, మట్టికి న్యాయం చేసే ఘాటైన గళం వినిపిస్తోంది. భారత జవాన్లపై జరిగిన అమానుష దాడులకు ప్రతిగా, ఓ దేశం ఎంతకాలం మౌనంగా ఉంటుందో తేల్చిన ఘడియ ఇది. ఉగ్రవాద శిబిరాలు మట్టిలో కలిసిపోయాయి. చీకటి నుండి పనిచేసిన వారు క్షణాల్లో బూడిద అయ్యారు. శత్రువులకు అణకువ చూపించే సమయం కాదు ం ఇది భారత్ ఎంతగా తట్టుకుంటుందో కాదు, ఎంతగా తిప్పికొడుతుందో చూపించే సందర్భం. సరిహద్దుల్లో కేవలం బుల్లెట్లు కాదు, మన గౌరవం, మన భద్రత, మన భవిష్యత్తు కాపాడుతోంది భారత సైన్యం. ఒక్కొక్కరి గుండెలో గర్వాన్ని రగిలించిన ఈ దెబ్బ ం ఇది కేవలం ప్రతీకారం కాదు, ఇది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. ఇప్పుడు పార్టీలు, కులాలు, మతాలకన్నా మిన్నగా మనమంతా ఒకే జాతిగా నిలవాలి. సైనికుడి చెయ్యిలో తుపాకి మాత్రమే కాదు, మన ఆశీర్వాదం కూడా ఉండాలి. ఎందుకంటే ఆయన రక్షిస్తున్నది మన భూమి, మన బిడ్డలు, మన సంస్కృతి. ఇప్పుడే సమయం. గళం ఎత్తాలి ం జయహో భారత్ అని, ఒక్క తుపాకీ శబ్దంలో లక్ష గళాల ధ్వని దాగుంటుంది. భారతమాతకి జయం కలగాలి. సైనికుడి జయమే, జాతికి గర్వకారణం అవుతుంది.

# శ్రీలంబోదర కల్చరల్‌అకాడమిఅధ్వర్యంలోకాశీ విశ్వనాథ్ అయోధ్య బాల రామ్ అవార్డు పురస్కారాలు ప్రధానం



అంబరానంటిన నృత్య కళోత్సవం



తెలంగాణ రాష్ట్ర వజ్ర భారతి న్యూస్ మే 07 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్: వారణాసి కాశి అయోధ్య లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శ్రీ లంబోదర కల్చర్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నాట్య విజ్ఞాన్ డా.కళా అశోక్ లాస్య నక్క వారి ఆధ్వర్యంలో అస్సిఘాట్ గంగా హారతి దగ్గర సుబాహ్ బనారస్,వానరసి కాశి వారు నిర్వహించిన నృత్య ఉత్సవం లో 50 మంది కళాకారులచే నృత్య ప్రదర్శన పాల్గొన్నారు చిన్నారులకు సుబాహ్ హ్ బనారస్,వానరసి కాశి డా.రత్నేష్ వర్మ ,సీమ కేశరి వారు చిన్నారులకు సర్టిఫికెట్ అందించడం జరిగింది, అలాగే శ్రీ లంబోదర కల్చర్ల అకాడమి జాతీయస్థాయి కాశీ విశ్వేశ్వర అవార్డు అందించడం జరిగింది. శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కళా అశోక్ నక్కా, అంతర్జాతీయ కళాకారులు,డా అరుణ్ సాయి విశాఖపట్నం ఎస్.కె డాన్స్ అకాడమీ హైదరాబాద్ డా.శ్రీ రాజ్,నటరాజ్ నృత్యాలయ డా.లక్ష్మి ప్రణవీ తదితరులు పాల్గొని చిన్నారులకు అవార్డు పుష్కరణ అందించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కళా అశోక్ నక్క మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడే విధంగా దేశములలో ఉన్నటువంటి వివిధ రంగాలలో ప్రతిభను సాధించినటువంటి వ్యక్తులను గౌరవిస్తూ గౌరవ పురస్కారాలని అందించడానికి శ్రీకారం చుట్టి భారతదేశ వ్యాప్తంగా శ్రీ లంభోదర కల్చర్ అకాడమీ ద్వారా అనేక కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నాట్య గురువులకు, చిన్నారి నాట్య మయూర్లకు, సమాజంలో వివిధ రంగాల సేవలను అందిస్తున్న వ్యక్తులను అవార్డు పురస్కాలని అందించి గౌరవిస్తున్నామన్నారు, తద్వారా నేటి సమాజంలో అంతర్జాతీయ స్థాయిలో శ్రీలంక అకాడమీ కి చిరస్థాయిగా పేరు ప్రతిష్టలు రావడం గర్వకారంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుటకు మీ అందరి సంకల్ప బలం అందించాలని ఆశిస్తున్నాను అన్నారు.







## భారతీయ జనతా పార్టీ ద్వారా అనేక సేవలు అందిస్తున్న దోమల శ్రీకాంత్ ని ఘనంగా సన్మానం

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

సిరిసిల్ల రాజన్న జిల్లా వజ్రభారతి న్యూస్ మే 07 జిల్లా స్టాఫ్ రిపోర్టర్: డా.కళా అశోక్ నక్క: సిరిసిల్ల రాజన్న జిల్లాలో భారతీయ జనతా పార్టీలో, సామాజిక సేవ కార్యక్రమాల్లో అనేక సేవలు అందిస్తున్న దోమల శ్రీకాంత్ సేవల్ని గుర్తించి పార్లమెంట్ సభ్యులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా దుమాల శ్రీకాంత్ కి అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ నిరంతరం పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ పార్టీ అధినేతల ప్రశంసలు అందుకుంటూ, సమాజంలో సైతం అనేక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ, పలుసేవనందిస్తూ పార్టీ శ్రేణుల పార్టీ అధినేతల మనసు గెలుచుకున్న నాయకుడిగా ప్రజా ప్రస్థానంలో తనదైన శైలిలో పార్టీ బలోపతాన్ని సాధిస్తూ నడుము బిగించి ముందుకు అడిగేస్తున్న యువ నాయకుడిగా వీరి సేవల్ని ప్రశంసిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి.దుమాలరాజిరెడ్డి. శేఖర్. క్రాంతి నర్సయ్య అభినయ్ తదితరులు పాల్గొన్నారు

## వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా వజ్రభారతి న్యూస్ మే7 స్టాఫ్ రిపోర్టర్ కే.బాబు :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కుంటాల మండలం అందకూర్ గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో టెంట్, త్రాగునీరు తదితర వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్. కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటా

**పార్టీ సభ్యత్వ 2 లక్షల రూపాయల చెక్కు అందజేత**

**నర్సాపూర్ తాలూకా ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**



మెదక్ జిల్లా వజ్ర భారతి న్యూస్ మే 07, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బ్యాగరి మహేందర్: మెదక్ జిల్లా కార్యకర్తలకు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు, నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట కి చెందిన బారాసా యువ నాయకులు పాపని గణేష్ గత ఆరునెలల క్రితం రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు,అతడికి బారాసా సభ్యత్వం ఉండడంతో పార్టీ నుండి మంజూరైన రూ.2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే హైదరాబాద్ మాదాపూర్ లోని వారి నివాసంలో మృతుడి తల్లి నాగమణికి అందజేశారు, ఈ కార్యక్రమంలో మాసాయిపేట మాజీ సర్పంచ్ చిట్టి మల్ల నాగ రాజు,నాయకులు మధుసూదన్ రెడ్డి,దుంపల శ్రీనివాస్, మఠం పవన్, ఏశం శివశంకర్,తదితరులు పాల్గొన్నారు ...

## యాదవులు ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : వజ్ర భారతి, మే 7:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం పట్టణంలోని రామాలయం రోడ్డులో శ్రీకృష్ణ మందిరంలో జరిగిన యాదవ సంఘం రాజకీయ అవగాహన తరగతుల్లో తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలలో యాదవులు ముందు ఉండాలన్నారు, నిరుపేద యాదవ విద్యార్థుల చదువు కోసం కూడా సంఘం ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయం చేయాలన్నారు , ఓట్లు మావి సీట్లు, మీవనే నినాదంతో మన జనాభా ప్రకారం మనకు వాటా వచ్చేలా డిమాండ్ చేయాలన్నారు, విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సీతారాములు యాదవ్ మాట్లాడుతూ యాదవ్ జాతి మొత్తం కూడా ఐక్యంగా ఉండాలని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని, యాదవుల కోసం తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షులు జెట్టి రామకృష్ణ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్, నక్క సాయిరాం యాదవ్, కుమ్మరి కుంట సాంబశివరావు యాదవ్ ,శ్రీరామ్ యాదవ్, మేకల మల్లీ బాబు యాదవ్, భద్రాచలం పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి యాదవ మిత్రులు హాజరయ్యారు



## ప్రభుత్వ పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు

### కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణి

### ఎమ్మెల్యే రామారావు పటేల్

**నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ మే 7 స్టాప్ రిపోర్టర్ కే.బాబు :** ప్రభుత్వ పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం భైంసా లోని ఐకేపీ కార్యాలయం లో పట్టణం, మండలానికి చెందిన 116 మంది ఎస్సి-ఎస్టి- మైనారిటీ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడారు. గతం కంటే భిన్నంగా ధరఖాస్తు చేసుకున్న స్వల్ప కాలంలోనే లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. కేవలం 118 మంది లబ్ధిదారులకు చెందిన దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయన్నారు. లక్ష రూపాయల తో పాటు కాంగ్రెస్ సర్కార్ తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఈ విషయం పై అసెంబ్లీ లో మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎంపిపి అబ్దుల్ రజాక్, నాయకులు సొలంకి భీమ్ రావ్, పట్టణ, మండల బిజెపి అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనుపోతుల మల్లేష్, నాయకులు పండిత్ రావ్, రావుల పోశెట్టి, గాలి రాజు, పిఎసిఎస్ డైరెక్టర్ వడ్నప్ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, తదితరులు ఉన్నారు.

## బుద్ధుని బోధనలు అనుసరణీయం

### బౌద్ధ భిక్షువు ధమ్మ సాగర్



**నిర్మల్ జిల్లా వజ్ర భారతి న్యూస్ మే 7 స్టాప్ రిపోర్టర్ కే. బాబు :** ప్రపంచానికి శాంతి అహింసాయుత మార్గాన్ని చూపిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని ధమ్మసాగర్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని అంబేద్కర్ నగర్లో ఉపాసకులు నాగ్సేన్ నారాయణ వాగ్మారే శ్రామినేర్ ధమ్మదీక్ష చేపట్టిన వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాసకులకు త్రిశరణ పంచశీలను ఉపదేశించారు. ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రామినేర్ దీక్షాపరులు దీక్షలు నేర్చుకున్న అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రత్యక్షంగా బుద్ధుని బోధనలు తెలుసుకోవడానికి దీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానవునికి మానవత్వంతో జీవించే శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షువు సంఘరత్న, భారతీయ బౌద్ధమహాసభ ఉత్తర తెలంగాణ సంస్కార్ విభాగము ఉపాధ్యక్షులు అబ్బారావు వాగ్మరే, సౌ%శీ%రక్షణ్ విభాగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ వాగ్మారే, రామారావు వాగ్మరే, రామ్ చందర్ జంగ్మే గంగాధర్ శృంగారే, అశోక్ వాగ్మరే, సమతా సైనికులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గల నివాళులు



**బాపట్ల జిల్లా (వజ్రభారతి)మే 7:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగాలను రాబోయే తరాలకి అందించడం కోసమే ప్రభుత్వాలు జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. సీతారామరాజు 128 వ వర్ధంతిని పురస్కరించుకొని బాపట్ల పట్టణంలోని సూర్యలంక రోడ్డులో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనుల ప్రాంతాలలో వెలుగును నింపాలని బ్రిటీష్ వారిని మట్టు కరిపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషిలోనూ మనస్సులోని విప్లవ జ్యోతిని వెలిగించారని అన్నారు. ఆయన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జయించడం మన అందరి అదృష్టం గా భావిస్తున్నారు. ఒక నాయకునికి నివాళ్ళు అర్పించడంలో అందరం భారత జాతి ముద్దు బిడ్డలుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మంతెన అనంత వర్మ, కోన రఘుపతి, టీడీపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకట శివనారాయణ, బీజేపీ బాపట్ల పట్టణ అధ్యక్షులు భావన్నారాయణ, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- 2029లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి
- అప్పుడే ప్రజాస్వామ్యం మునుగడ, రాష్ట్ర అభివృద్ధి
- నిబద్ధత కలిగిన నేత ఎమ్మెల్యే ఏలూరి
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు ఏలూరి
- సీఎంఆర్ చెక్కుల పంపిణీలో మంత్రి పార్ధసారథి ,ఎమ్మెల్యే ఏలూరి



బాపట్ల జిల్లా ( వజ్రభారతి) మే 7: ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి,శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా 37 మంది లబ్ధిదారులకు రూ. 28,85,002 రూపాయలు)విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. 2029లో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథకాలను అత్యధికంగా అందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి విశేష ప్రజాదరణ కలిగిన నేత అని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సమస్యలకే ఎమ్మెల్యే ఏలూరి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాడని అభివృద్ధి సంక్షేమం తప్ప వేరే ఆలోచన ఉండదన్నారు. వివాద రహితుడిగా అభివృద్ధి కాముకుడిగా మంచి పేరు ఉందన్నారు.ఎమ్మెల్యే ఏలూరి తెలుగు దేశం పార్టీకి నిబద్ధత కలిగిన నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నితుడన్నారు. ఉన్నత ఆశయాలు కలిగిన స్వార్థం లేకుండా నియోజకవర్గా అభివృద్ధి ఆయన లక్ష్యం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. తమ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ఇది పేదల ప్రభుత్వం ప్రజల మంచి కోరే ప్రభుత్వం కష్టాల్లో బాధల్లో ఉన్న ప్రజలకు ఆసరాగా ఉండే ప్రభుత్వం. ఇప్పటివరకు నియోజకవర్గంలో 730 మందికి 4 కోట్ల 65 లక్షల 54 వేల 512 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేవలం పర్చూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు ఈ సహాయనిధి అందిందని గర్వంగా చెప్పగలుగుతున్నానని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు

# అన్ని విధాలుగా మేలైన చర్యలు ..

## రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్






భీమవరం , వజ్రభారతి , మే 07, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :జిల్లా అభివృద్ధికి అన్ని విధాలుగా మేలైన చర్యలను చేపట్టినట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.బుధవారం భీమవరం కలెక్టరేట్ విశిష్ట సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా సమీక్ష మండలి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. తొలుత సమీక్ష ప్రారంభానికి ముందు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళు లర్పించారు.తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గత ఆరు నెలలుగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు, నూతనంగా చేపట్టిన ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశంలో వివరించారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తొలుత వ్యవసాయ శాఖ పై సమీక్షిస్తూ రబీ సీజన్ లో దిగుబడి ఎంత వచ్చింది, ఎంత కొనుగోలు చేశారు, ఇంకా ఎంత రావచ్చు అనే విషయాలను ప్రస్తావించారు. జిల్లాలో ఏఏ వెరైటీలను సాగు చేస్తున్నారు, వాటికి బహిరంగ మార్కెట్ ఉన్నదా అని అడిగి తెలుసుకున్నారు. రేషన్ పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాలు, ప్రజలు అందరూ వినియోగించే రైతులకు లాభ సాటి అయిన వరి వంగడాలను సాగుకు సూచించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులను కూడా ఆరా తీసి మంచి వెరైటీని సూచించాలన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో డ్రోన్ టెక్నాలజీని బాగా ప్రోత్సహించాలని సూచించారు. రైతులకు 50 శాతం సబ్సిడీపై తార్పాలిన్లను అందించేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపై ప్రజల్లో హార్టికల్చర్ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. అత్యవసర పనులను ఓ అండ్ ఎం కింద చేపట్టడానికి ప్రతిపాదనలను రూపొందించామని, క్యాబినెట్లో ఆమోదించిన వెంటనే పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కాలువలు, డ్రెయిన్లు పూడుకుపోవడం వలన నరసాపురం ప్రాంతంలో సాగు విస్తీర్ణం తగ్గిపోతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలన్నారు. సముద్రపు నీరు ఎగదన్నుతుందని, ఈస్ట్ పొక్కులేరు, వెస్ట్ పొక్కులేర్ షట్టరల గురించి ప్రస్తావించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆక్వా కల్చర్ గురించి సమీక్షిస్తూ ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సబ్సిడీపై త్వరలోనే ఒక నిర్ణయాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఉండిలో నిర్మించిన ఫిషరీస్ రీసెర్చ్ స్టేషన్ వినియోగంలోనికి రాలేదని, విలువైన యంత్ర సామాగ్రి నిరుపయోగంగా ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ దీనిని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి విద్యాశాఖ గురించి సమీక్షిస్తున్న సమయంలో మనబడి- మన భవిష్యత్తు పనులు ఏ విధంగా సాగుతున్నాయని ఆరా తీశారు. పాఠశాలల విలీనం కారణంగా స్కూల్స్ మూసివేయడం లక్ష్యం కాదని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో ప్రత్యేక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ఎస్.సి.పి.సి చైర్ పర్సన్ పీతల సుజాత స్కూల్స్ విలీనం కారణంగా సమస్యను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఏదైనా సమస్య ఉంటే పరిశీలించాలని డీఈఓ ను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ను సమీక్షిస్తున్న సందర్భంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ దివ్యాంగుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తో దివ్యాంగుల ఇబ్బంది పడుతున్నారని, వైజాగ్, రాజమండ్రి వెళ్లాల్సి వస్తుందని ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఇన్చార్జి మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎక్కువగా జరగాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖ సమీక్షలో ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే టిడ్కో గృహాలకు చేయవలసిన చిన్న చిన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. డి డి ఆర్ సి సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విద్యుత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి పీఎం సూర్యఘర్, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు అవసరమైన స్థలాల గుర్తింపు, ప్రభుత్వ భవనాలపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, అవసరమైన ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తదితర అంశాలపై సమీక్షించి, విద్యుత్ శాఖ అధికారులకు పలు ఆదేశాలను జారీ చేశారు.డి డి ఆర్ సి సమావేశంలో చర్చించిన అంశాలపై విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ అన్ని శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షించడం జరిగిందని, శాసనసభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన అంశాలపై తగు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమ శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ఆసుపత్రులలో మంచి పరికరాలు ఉన్న వినియోగించడానికి టెక్నీషియన్ల కొడత ఉందని తాడేపల్లిగూడెం, తణుకు ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకురావడం జరిగిందని, దీనిపై. ఆరోగ్యశాఖ మంత్రితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే భీమవరం పరిధిలో మూడు బ్రిడ్జిలు నిర్మాణాలు అప్రోచ్ రోడ్లు లేక పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం భీమవరం శాసనసభ్యులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆర్ అండ్ బి

## అల్లూరి సీతారామరాజు అందరికి ఆదర్శ

**బాపట్ల జిల్లా (వజ్రభారతి)మే 7:** అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను ప్రతిఒక్కరు జ్ఞాపకం చేసుకోవాలని బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. అల్లూరి సీతారామరాజు 128 వ వర్ధంతినీ పురస్కరించుకొని పట్టణంలోని సూర్యలంక రోడ్లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు అందరికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని ఈ సందర్భంగా రఘుపతి పేర్కొన్నారు. ఆయన చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు అనంత వర్మ, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**రాజకీయాలంటే రాజీపడటం, సంపదను పోగేసుకోవటం, కుర్చీ కోసం కొట్లాడటం కాదనీ, నమ్మిన విలువ కోసం జీవితాంతం నిలబడటమేనని ఆచరణలో చూపిన ఆదర్శనేతల్లో దామోదరం సంజీవయ్య ఒకరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా కేవలం 39 ఏళ్ల వయసులో బాధ్యతలు చేపట్టిన సంజీవయ్య తన పదవీ కాలంలో అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి.. రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించారు. దళితుడిగా జీవితంలో ఎంతో వేదనను, పీడనను అనుభవించినా.. ఏనాడూ తన ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని వదులుకోని మహానాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు.**

**(వజ్రభారతి తెలుగు దినపత్రిక డెస్క్)**

దామోదర సంజీవయ్య 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా, కల్లూరు మండలంలో, కర్నూలు నుండి ఐదు కిలోమీటర్ల దూరములో ఉన్న పెద్దపాడు లో ఒక దళిత కుటుంబములో మునెయ్య, సుంకులమ్మ దంపతులకు జన్మించాడు. ఐదుగురు పిల్లలున్న ఆ కుటుంబములో చివరివాడు సంజీవయ్య. ఆయన కుటుంబానికి సొంత భూమి లేకపోవడము వలన నేత పనిచేసి, కూలి చేసి జీవనము సాగించేవారు. సంజీవయ్య పుట్టిన మూడు రోజులకు తండ్రి మునెయ్య చనిపోగా కుటుంబము మేనమామతో ప్యాలకుర్తికి తరలివెళ్లినది. అక్కడ సంజీవయ్య పశువులను కాసేవాడు. మూడు సంవత్సరాల తరువాత



స్వయంపరిపాలనా శాఖా మంత్రి 1960 జనవరి 11 - 1962 మార్చి 29 ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి.

- 1962 జూన్ - 1964 జనవరి 6 అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు.
- 1964 జనవరి 24 - 1964 జూన్ 9 నెహ్రూ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రి 1964 జూన్ 9 - 1966 జనవరి 23 లాల్ బహుదూర్ శాస్త్రి ప్రభుత్వములో కేంద్ర శ్రమ, ఉద్యోగ శాఖామంత్రి
- 1966 జనవరి 24 - 1967 మార్చి 12 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి 1970 ఫిబ్రవరి 18 - 1971 మార్చి 18 ఇందిరా గాంధీ ప్రభుత్వములో కేంద్ర శ్రమ, పునరావాస శాఖామంత్రి 1971 మార్చి 18 - 1972 మే 7 అఖిల భారత కాంగ్రేస్ కమిటీ అధ్యక్షుడు.
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవరెడ్డి తన ప్రత్యర్థి అయిన పిడతల రంగారెడ్డిని దెబ్బకొట్టాలని కర్నూలు జిల్లాలోని బస్సురూట్లను జాతీయాకరణ చేశారు. అప్పుడు సుప్రీంకోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందువల్ల సంజీవరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆ స్థానంలో తాత్కాలికంగా కేంద్ర మధ్యవర్తిగా దామోదరం సంజీవయ్యను 1960 జనవరిలో రాష్ట్రానికి తీసుకువచ్చారు. కనుక సంజీవయ్య శాసన సభలో అధిక సంఖ్యాకుల బలంతో వచ్చిన వ్యక్తి కాదు. సహజంగా కుల, ముఠా రాజకీయాల మధ్య సతమతమయ్యారు. బలీయమైన రెడ్డి వర్గం ఎ.సి.సుబ్బారెడ్డి నాయకత్వాన ఎదురు తిరిగి సొంత పక్షం పెట్టుకున్నారు. 1962లో ఎన్నికలు జరిగి తిరిగి కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినపుడు సంజీవయ్య పోటీ చేద్దామనుకున్నారు కానీ ఢిల్లీ నాయకత్వం అందుకు అంగీకరించలేదు. 1962లో ముఖ్యమంత్రిగా దిగిపోయిన సంజీవయ్య, గవర్నరుకు రాజీనామా సమర్పించిన మర్నాడే సికిందరాబాదులో తన భార్యను వెంటబెట్టుకుని అజంతా టాకీసులో సినిమాకని నడచి వెళ్ళారు. త్రోవలో ఎస్.వి.పంతులు కనిపిస్తే రా పంతులూ సినిమాకి పోదాం అని ఆయనను కూడా వెంటబెట్టుకు వెళ్ళారు. సంజీవయ్య వ్రాసిన లేబర్ ప్రాబ్లమ్స్ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పుస్తకాన్ని ఆక్స్ ఫర్డ్ వారు ప్రచురించారు. 1967లో ఎన్నికల ప్రచార సమయములో విజయవాడ నుండి

# చరిత్రాత్మిక...విప్లవాత్మక... పథకాలను ప్రవేశపెట్టిన దామోదరం సంజీవయ్య

## సీఎంగా దామోదర సంజీవయ్య పథకాలు నేటికీ చిరస్మరణయం

**ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించిన ఏకైక తెలుగు వెలుగు**

**జెనీవాలో, ఐక్యారాజ్య సమితి అనుబంధ అంతర్జాతీయ కార్మిక సదస్సులో ప్రసంగం**

**ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని వదులుకోని మహానాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయిన ముఖ్యమంత్రి**

తిరిగి పెద్దపాడు చేరుకున్నారు. సంజీవయ్య అన్న చిన్నయ్య కుటుంబ పోషణ బాధ్యతలు స్వీకరించి సంజీవయ్యను బడికి పంపించాడు. పెద్దపాడులో 4వ తరగతి వరకు చదివి ఆ తరువాత కర్నూలులోని అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ పాఠశాలలో చేరాడు. 1935లో కర్నూలు మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో చేరి 1938లో (ఎస్.ఎస్.ఎల్.సీ) జిల్లాలోనే ప్రథమునిగా ఉత్తీర్ణుడయ్యాడు.

**సంజీవయ్యకు విద్యార్థిగా ఉన్న రోజుల్లో**

రాజకీయాలపై, స్వాతంత్ర్యోద్యమముపై ఏమాత్రము ఆసక్తి చూపలేదు. కానీ లా అప్రెంటిసు చేస్తున్న సమయములో వివిధ రాజకీయనాయకుల పరిచయము, సాంగత్యము వలన రాజకీయాలలో ప్రవేశించాలనే ఆసక్తి కలిగినది. సంజీవయ్య మంచి వక్త. తెలుగులోనూ, ఇంగ్లీషులోనూ ధారాళంగా, మనోరంజకంగా మాట్లాడేవారు. 1950 జనవరి 26న రాజ్యాంగము అమలులోకి రావడముతో అప్పటి దాకా రాజ్యాంగ రచన నిర్వహించిన భారత రాజ్యాంగ సభ ప్రొవిజనల్ పార్లమెంట్ గా అవతరించింది. అయితే ప్రొవిజనల్ పార్లమెంటులో, రాష్ట్రాల శాసనసభలలో రెండిట్లో సభ్యత్వము ఉన్న సభ్యులు ఏదొ ఒకే సభ్యత్వముని ఎన్నుకోవలసి వచ్చింది. షెడ్యూల్డ్ కులమునకు చెందిన ఎస్.నాగప్ప అలా తన శాసనసభ సభ్యత్వము అట్టిపెట్టుకొని ప్రొవిజనల్ పార్లమెంటుకు రాజీనామా చేయడముతో ఆ స్థానమును పూరించడానికి బెజవాడ గోపాలరెడ్డి, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రేసు కమిటీ తరఫున సంజీవయ్యను ఎంపిక చేశాడు. ఎన్నికలు జరిగి తొలి విధానసభ ప్రమాణస్వీకారము చేయడముతో 1952 మే 13 న ప్రొవిజనల్ పార్లమెంటు రద్దయినది. టంగుటూరి ప్రకాశం పంతులు మంత్రివర్గములో ఆరోగ్యశాఖా మంత్రిగా ఉండగానే సికింద్రాబాదులో పాఠశాల ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కృష్ణవేణిని సంజీవయ్య 1954, మే 7 న పెద్దలు కుదిర్చిన పెళ్ళి చేసుకున్నాడు. వీరికి సంతానము లేదు. సుజాత అను ఒక బాలికను దత్తత తీసుకున్నారు.

**కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా..**

సంజీవయ్య నచ్చారో లేక ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేనందుకు నష్టపరిహారంగానో కానీ సంజీవయ్యను దిల్లీ పిలిపించారు నెహ్రూ. అఖిల భారత కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడిని చేశారు.

- 1962-1964 వరకూ నెహ్రూ హయాంలో, 1971-72 మధ్య ఇందిర హయాంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా రెండుసార్లు పనిచేశారు సంజీవయ్య. అలా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా పనిచేసిన తొలి దళితుడిగా కూడా రికార్డు సృష్టించారు. మొట్టమొదటిసారి కాంగ్రెస్ అధ్యక్షుడు అయినప్పుడు ప్రధాని నెహ్రూ లేచి సంజీవయ్యను పిలిచి, "సర్ మీ కుర్చీని అలంకరించండి అంటూ స్వాగతం చెప్పారు. నెహ్రూ అంతటి వారు లేచి తనను సర్ అని పిలిచి అధ్యక్ష స్థానం అలంకరించమనేసరికి ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు సంజీవయ్య" అన్నారు.
- 1964, 1970లలో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారాయన. నెహ్రూ, నందా, శాస్త్రి, ఇందిర కాబినెట్లలో కేంద్ర మంత్రిగా పరిశ్రమలు, కార్మిక శాఖలకు పనిచేశారు. కార్మిక శాఖ మంత్రిగా జెనీవాలో, ఐక్యారాజ్య సమితి అనుబంధ అంతర్జాతీయ కార్మిక సదస్సులో ప్రసంగించారు. కంపెనీలు, ఫాక్టరీలు తమ సిబ్బందికి తప్పనిసరిగా ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలనే చట్టం తేవడం ద్వారా సంజీవయ్య పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది. అదే సమయంలో దిల్లీ కేంద్రంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలిపి ఉంచే ఒక రాజకీయ వేదికగా 'సేవా స్థంబ్' అనే సంస్థ ప్రారంభించారు. 'తరువాత కాలంలో బీఎస్పీ ప్రారంభించిన కాన్షీరాం కూడా 'ఈ విషయంలో నాకు దామోదరం సంజీయవ్య స్ఫూర్తి' అని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు"

**అనేక పదవులు అలంకరించిన సంజీవియ**



- 1950 - 1952 ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యుడు1952 ఏప్రిల్ 20 - 1953 అక్టోబర్ 1 మద్రాసు రాష్ట్ర శాసనసభ్యుడు. రాజాజీ మంత్రివర్గములో మద్రాసు రాష్ట్ర మున్సిపల్, సహకార శాఖా మంత్రి
- 1953 అక్టోబర్ 1 - 1954 నవంబర్ 15 ప్రకాశం మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర ఆరోగ్య, హరిజనోద్ధరణ, పునరావాస శాఖా మంత్రి1955 మార్చి 28 - 1956 నవంబర్ 1 బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గములో ఆంధ్ర రాష్ట్ర రవాణా, వాణిజ్య పన్నుల శాఖా మంత్రి 1956 నవంబర్ 1 - 1960 జనవరి 10 నీలం సంజీవరెడ్డి మంత్రివర్గములో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శ్రమ, స్థానిక

హైదరాబాదుకు వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదం నుంచి పూర్తిగా ఎన్నటికి కోలుకోలేకపోయాడు. 1972 మే 7 వ తేదీ రాత్రి 10:30 గంటల ప్రాంతములో ఢిల్లీలో గుండెపోటుతో మరణించాడు. ఆయన అంత్యక్రియలు మే 9వ తేదీన సికింద్రాబాదులోని పాటిగడ్డలో అధికార లాంఛనాలతో జరిగినవి. ఆయన స్మారకార్థం పాటిగడ్డ సమీపమున ఒక ఉద్యానవనమును పెంచి ఆయన పేరుమీదుగా సంజీవయ్య పార్కు అని పేరు పెట్టారు. 2008 లో విశాఖపట్నంలో స్థాపితమైన ఆంధ్ర ప్రదేశ్ నేషనల్ లా యూనివర్సిటీకి ఆయన జ్ఞాపకార్థం 2012 లోదామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ అని పేరుమార్చారు.

రిజర్వేషన్లు వృద్ధాప్య పింఛన్ పెన్షన్ల మంజూరు

రాయలసీమలోని బోయ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చారు. కోస్తా ప్రాంత కాపు (తెలగ), రాయలసీమ బలిజలను బీసీ జాబితాలో చేర్చారు. మండల్ కమిషన్ కంటే ముందే బీసీలకు రిజర్వేషన్లు అమలు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలతో పాటూ, ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలయ్యేలా 1961లో ఉత్తర్వులు ఇచ్చారు. ముఖ్యమంత్రిగా 6 లక్షల ఎకరాలను పేదలకు పంచారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల, గనుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

హంద్రీ నదిపై గాజులదిన్నె ప్రాజెక్టు (ఇప్పుడు సంజీవయ్య సాగర్), ఆత్మకూర్ అటవీ ప్రాంతంలో వరదరాజుల ప్రాజెక్టు మొదలుపెట్టారు. పులిచింతల ప్రాజెక్టు, వంశధార ప్రాజెక్టుల శంకుస్థాపన చేశారు.

'ఆయన సీఎంగా ఉన్నప్పుడు నాగార్జున సాగర్ నిర్మాణం సాగుతోంది. దాచేపల్లి నుంచి సిమెంట్ తొందరగా వచ్చేలా మానిటర్ చేశారు. నాగార్జున సాగర్ త్వరగా పూర్తయ్యేందుకు చాలా కృషి చేశారాయన" అన్నారు .'వ్యవసాయంతో పాటూ పరిశ్రమలపైనా శ్రద్ధ పెట్టారు. ఇప్పుడు హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు సంజీవయ్య కృషి వల్ల వచ్చినవే. దిల్లీలో లాబీ చేసి అవి హైదరాబాద్‌కు వచ్చేలా కృషి చేశారు. జిల్లాల్లో పారిశ్రామిక పార్కులు ప్రారంభించారు" అని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వాలు పోటాపటీగా అమలు చేస్తోన్న వృద్ధాప్య పింఛన్లు ప్రారంభించింది ఈయనే. "ఒకసారి ముఖ్యమంత్రి హోదాలో సొంతూరు వచ్చి, తిరిగి వెళుతూ తల్లికి వంద రూపాయలు ఇచ్చారు. ప్రతి నెలా, ప్రతి ఒక్కరికీ ఇలా ఎవరు డబ్బు ఇస్తారు అన్న తల్లి ప్రశ్నకు సమాధానంగా వృద్ధాప్య పింఛన్ ప్రారంభించారు. అప్పట్లో నెలకు 25 రూపాయల పింఛన్ ఇచ్చేవారు" .

## సంజీవయ్య సాహిత్యం

సంజీవయ్యలో చాలా మందికి తెలియని కోణం సాహిత్యం, సంగీతం. తన జన్మవృత్తాంతంపై స్వయంగా సీస పద్యం రాసుకున్నారాయన 'కనకాంతులీను కర్నూలు సీమలో%ా%' అంటూ సాగుతుందా పద్యం. తాను పూజలో పాడుకునేందుకు వినాయకుడు, సరస్వతీ దేవిలపై హంసధ్వని రాగంలో స్తోత్రం రాసుకుని, ట్యూన్ చేసుకున్నారు. భీష్మ జననం అనే హరికథ రాశారు. ఆయన రాసిన మరికొన్ని సాహిత్య గ్రంథాలు అందుబాటులో లేవు. సీఎంగా మొదటిసారి 'అఖిల భారత తెలుగు రచయితల సంగీతి' నిర్వహించారు. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ సంజీవయ్య మిత్రులు. ఒక ప్రాచీన కావ్యంపై చర్చ మా ఇద్దరినీ మిత్రులుగా చేసిందని ఒక సందర్భంలో చెప్పారు భరద్వాజ. 'సంజీవయ్యకు మొక్కెద' అంటూ ఆయనపై కవిత్వం రాశారు దాశరథి

- మాల దాసరి కులంలో వారసత్వ కళా రంగం పాటలు గానామృతం "మాల దాసరి కులస్తులు స్వతహాగా వాద్యకారులు. పాటలు పాడతారు. అలా అనువంశికంగా వచ్చిన విద్య ఆయనకు రాజకీయంగా బాగా ఉపయోగపడింది. బహిరంగ సభల్లో భారత, భాగవత పద్యాలు పాడుతూ, ఛలోక్తులు విసురుతూ, పౌరాణిక, ఇతిహాస వృత్తాంతాలు చెబుతూ జనాన్ని తన వైపుకు తిప్పుకునేవారు. అందుకే ఆయన బహిరంగ సభలపై ప్రత్యేక ఆసక్తి ఉండేది. జనాన్ని కట్టిపడేసేవారు" అన్నారు.



inted, Published, Edited & Owned by PAMMI YEDUKONDALU, Published From Door No. 2-2-14, 13th Ward, Komaravaram Road, TANUKU -534 211 West Godavari Dt., A.P.,
ted at SRI SATYA OFFSET PRINTERS, Venkatrama Theater Street, TADEPALLIGUDEM - 534 102, West Godavari Dt., A.P. Editor : PAMMI YEDUKONDALU